వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 11
బుధవారం, సెప్టెంబరు13, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 16న రాత్రే నగరానికి అమిత్ షా.. సెప్టెంబర్ 17న టూర్ షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్:** బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఒకరోజు ముందే ఆయన హైదరాబాద్‌కు చేరుకుంటారు. 17న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే హైదరాబాద్ విమోచన దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. 16న మహారాష్ట్రలోని ఔరంగాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఐఏఎఫ్ ప్రత్యేక విమానంలో రాత్రి 8 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు సీఆర్‌పీఎఫ్ ఆఫీసర్స్ మెస్ నుంచి రోడ్డుమార్గాన సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌కు చేరుకుంటారు. ఉదయం 9 నుంచి 11 గంటల దాకా హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్ ఇతర పోలీసు బలగాల వందనం స్వీకరిస్తారు. అనంతరం రోడ్డుమార్గాన శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఉదయం 11.50 నిమిషాలకు ఐఏఎఫ్ ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళతారు.




## తెలంగాణలోనూ 'గృహలక్ష్మి'?

ప్రతి మహిళకు నెలకు రూ. 2 వేల నగదు సాయం అందిస్తామంటూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన 'గృహలక్ష్మి' పథకాన్ని తెలంగాణలోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభలో ఈ పథకాన్ని సోనియా చేత ప్రకటింపజేయాలని యోచిస్తోంది. 2



## 16న మధ్యాహ్నం సీడబ్ల్యూసీ భేటీ షురూ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల షెడ్యూల్ విడుదలయింది. మంగళవారం అర్ధరాత్రి ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం 16న మధ్యాహ్నం సీడబ్ల్యూసీ సభ్యులు హైదరాబాద్ చేరుకుంటారు.



## షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

### దళితులను దగా చేసిన కేసీఆర్

### నేడు, రేపు బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగ దీక్ష.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మన్సూరాబాద్/ఘట్‌కేసర్:** తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే 80 రోజుల్లో ఎన్నికలు రానున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని మన్సూరాబాద్‌లో నిర్వహించారు. మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కిషన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అలాగే మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లో నిర్వహించిన బీజేవైఎం రాష్ట్రస్థాయి సమావేశానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో 2

## ఇంకెంత కాలం సెంటిమెంట్‌తో ప్రజల్ని మోసం చేస్తారు?

### కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల



**హైదరాబాద్:** ఇంకెంత కాలం తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజల్ని మోసం చేస్తారంటూ మంత్రి కేటీఆర్‌ను వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిలదీశారు. హామీలు నెరవేర్చకుండా ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ద్రోహులంటూ బురద చల్లడం ఆపి, అధికారంలోకి వచ్చిన దశాబ్ద కాలంలో తెలంగాణకు ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు షర్మిల బహిరంగలేఖ విడుదల చేశారు. 'గతంలో మిమ్మల్ని తెలంగాణ ద్రోహులు అని విమర్శించినవాళ్లే ఇప్పుడు మీ కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు'అని ఆమె గుర్తుచేశారు. చెప్పాలంటే అసలు సిసలైన తెలంగాణ ద్రోహులు మీరేనని ధ్వజమెత్తారు. బంగారు తునక రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పులకుప్పగా చేయడమే కాకుండా 38 వేల ఎకరాల ప్రభుత్వభూమిని అమ్ముకున్నా రని షర్మిల ఆరోపించారు. ప్రజలకు ఏమేం హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు.

# జమిలి.. చీప్ జిమ్మిక్కు

- మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- ప్రజల అటెన్షన్‌ను పక్కదారి పట్టించేందుకు మోదీ కుట్ర
- తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ఎత్తగొట్టేందుకే జమిలి
- ఆయా రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి ఖాయంగా కనిపిస్తుండటమే కారణం
- ఓడితే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం చూపుతుందనే భయం
- జమిలి ఎన్నికలు వచ్చినా మాకు ఎలాంటి నష్టం లేదు
- లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూలంగానే ప్రజల తీర్పు
- లెక్కలు కుదరకపోవడం వల్లే కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోలేదు
- మేము బీజేపీతో కుమ్మక్కయ్యామనడం అర్థరహితం



### ఆంధ్ర పరిణామాలపై ఆసక్తి లేదు



'ఏపీలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మేమెందుకు కామెంట్ చేయాలి. ఆంధ్రా రాజకీయాలు, అక్కడి పరిణామాలతో మాకు సంబంధం లేదు. వాటిపై మాకు ఆసక్తి లేదు. అది వారి తలనొప్పి. ఏపీ పరిస్థితులు, కేసు పూర్వాపరాలు తెలియకుండా తీర్పులు ఇవ్వలేం. మేం తెలంగాణ పాలనపై మాత్రమే దృష్టి కేంద్రీకరించాం. మాకు ఇక్కడ ఇతర తలనొప్పులు ఉన్నాయి. ఇక్కడ యూ ట్యూబ్ చానెళ్లు పెట్టి సీఎంను రోజూ తిడుతున్నారు. రన్నింగ్ కామెంటరీ చేయడం జాతీయ పార్టీ పనికాదు. జాతీయ అంశాలపై మాట్లాడాలి..' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**హైదరాబాద్:** 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న చీప్ జిమ్మిక్కు. ప్రజల అటెన్షన్‌ను పక్కదారి పట్టించే కుట్ర. గతంలోనూ ఈ తరహా జిమ్మిక్కులు చూశాం. గతంలో మోదీ ఇచ్చిన హామీలేవీ నెరవేరనందునే బీజేపీ ఇలాంటి అంశాలను తెరమీదకు తెస్తోంది. త్వరలో ఎన్నికలు జరిగే 5 రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి ఖాయంగా కనిపిస్తున్నందున తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ఇప్పట్లో జరగకుండా ఆపే కుట్ర జరుగుతోంది. ఆయా రాష్ట్రాల్లో ఓటమి పాలైతే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం చూపుతుందనే భయంతో ప్రజలను గందరగోళ పరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. జమిలి ఎన్నికల పేరిట ప్రజల దృష్టిని మళ్లించడంలో బీజేపీ కొంతమేర సక్సెస్ అయ్యింది..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు అన్నారు. మంగళవారం ప్రగతిభవన్‌లో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు.

**ఆ శక్తి ఎవరికీ లేదు**

'వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ఆపే శక్తి కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా ఎవరికీ లేదు. మోదీ లాంటి వ్యక్తి ఏదో ఎజెండా లేకుండా దీనిని తెరమీదకు తెస్తారని అనుకోవడం లేదు. 17 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నందున ఈ విధానాన్ని అమలు చేస్తారనే అనుమానం ఉంది. అయితే ఈ నెల 18న ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో ఏం జరుగుతుందో మోదీ, అమిత్ షా మినహా ఎవరికీ తెలియదు. రామ మందిరం ప్రారంభం తర్వాతే మోదీ ఎన్నికలకు వెళితే ఏప్రిల్, మే నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయి. ఈలోగా ఎన్నికలు జరిగే తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు సెపరేట్‌గా పోలింగ్ నిర్వహించే ఉద్దేశం మోదీకి లేదు. ఎలాగైనా ఐదు రాష్ట్రాల ఎన్నికలను ఎత్తగొట్టాలనే జమిలి ఎన్నికలను తెరమీదకు తెస్తున్నారు. అయితే దీనికి అనుసరించే విధానం ఏంటి? పార్లమెంటు సమావేశాల్లో రాజ్యాంగ సవరణ చేసి ఐదు రాష్ట్రాల ప్రస్తుత అసెంబ్లీ గడువు పెంచుతారా? లేక రాష్ట్రపతి పాలన విధిస్తారా? వంటి అంశాలపై స్పష్టత లేదు. రాష్ట్రపతి పాలన విధిస్తే కేంద్రం విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మోదీ ఒక్కరోజు కూడా అధికారం వదులుకునే రకం కాదు కాబట్టి మమ్మల్ని కూడా అటు వైపు గుంజుకు వెళ్లే ప్రయత్నం చేస్తారు. మామూలుగా అయితే వచ్చే నెల 5 లేదా 10 తేదీ లోపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావాలి..' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**తెలంగాణ, మహారాష్ట్రలోనే పోటీ**

'పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చే అంశాలను చూసిన తర్వాతే బీఆర్ఎస్ వైఖరి వెల్లడిస్తాం. అయితే జమిలి ఎన్నికలు వచ్చినా మాకు ఎలాంటి నష్టం లేదు. ఈసారి తెలంగాణ ప్రజలు అటు లోక్‌సభ, ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా అనుకూల తీర్పును ఇస్తారు. జమిలి ఎన్నికలు వస్తే మోదీ, షా దేశమంతటా ఫోకస్ చేయాల్సి వస్తుంది. మేము తెలంగాణ, మహారాష్ట్రలోనే పోటీ చేస్తాం. ఒకవేళ ఎన్నికలు వాయిదా పడితే 'పాలమూరు- రంగారెడ్డి', 'సీతారామ' వంటి ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటాం. పార్టీలో అంతర్గత అంశాలు సరి చేసుకోవడానికి మాకు మరింత సమయం దొరుకుతుంది. అయితే తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్ వంటి ఒకటి రెండు రాష్ట్రాల కోసం ఎన్నికలు వాయిదా వేసి మోదీ బదనాం అవుతాడని అనుకోవడం లేదు..' అని మంత్రి అన్నారు.

**90కి పైగా సీట్లలో బీఆర్ఎస్ గెలుపు**

'కమ్యూనిస్టుల ఐడియాలజీ, విచ్ఛిన్నకర శక్తుల పట్ల వారి వైఖరి, భావ సారూప్యతతో మాకు ఏకీభావం ఉంది. కానీ సీట్ల లెక్కలు కుదరకపోవడంతోనే వారితో పొత్తు సాధ్యం కాలేదు. మాకు 105 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండటంతో వారు అడిగిన సీట్లు ఇవ్వడం సాధ్యం కాలేదు. 115 మంది అభ్యర్థులను ఏకకాలంలో ప్రకటించడంతో విపక్షాలు కకావికలం అయ్యాయి. కేసీఆర్‌ను ఎదుర్కోవడంలో గందరగోళంలో పడ్డాయి. మరోవైపు బీఆర్ఎస్‌లో టికెట్ రాని వారు తమ పార్టీల్లోకి వస్తారనే కాంగ్రెస్, బీజేపీల ఆశలు అడియాశలయ్యాయి. సర్వేలు, వివిధ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం 90కి పైగా సీట్లలో బీఆర్ఎస్ గెలుస్తుంది. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరిస్తారు. మేము 99 శాతం టికెట్లు ప్రకటించాం. ప్రతిపక్షాలు అప్లికేషన్లు అమ్ముకుంటూ రేపు టికెట్లు కూడా అమ్ముకునే పరిస్థితిలో ఉన్నాయి..' అని ఆరోపించారు.

**జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు**

'మేము బీజేపీతో కుమ్మక్కయ్యామనడం అర్థరహితం. జాతీయ స్థాయిలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి. కేసీఆర్‌తో సరిపోయే నాయకులెవరూ తెలంగాణలో లేరు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలో రాజకీయ అస్థిరత లేదు. మా సీఎం అభ్యర్థి కేసీఆర్. కాంగ్రెస్, బీజేపీల సీఎం అభ్యర్థులెవరో చెప్పగలరా? ఢిల్లీ నుంచి వచ్చే సీల్డ్ కవర్ ముఖ్యమంత్రులు కావాలా.. ప్రజా నాయకుడు కేసీఆర్ కావాలో ప్రజలే తేలుస్తారు..' అని కేటీఆర్ అన్నారు.

# మద్యం పోసి... సిగరెట్లు తాగించి

- సర్కారు సీరియస్... విచారిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ
- ర్యాగింగ్‌పై ఉక్కుపాదం మోపాలని నిర్ణయం
- ఇకపై ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలకు రంగం సిద్ధం
- ముందుగా ర్యాగింగ్ నిరోధక కమిటీలు పటిష్టం
- ఈ-మెయిల్ ఐడీ, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుకు యోచన

**బట్టలు విప్పించి డ్యాన్సులు చేయించి**
**గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ రాక్షస క్రీడ**




**హైదరాబాద్:** గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి 10 మంది ఎంబీబీఎస్ విద్యార్థులను సస్పెండ్ చేయడంతో వైద్య విద్యార్థి లోకం ఉలిక్కిపడింది. ర్యాగింగ్ పేరిట కొందరు సీనియర్ ఎంబీబీఎస్ విద్యార్థులు ఇటీవల జూనియర్ ఎంబీబీఎస్ విద్యార్థులను అర్ధరాత్రి 2 గంటల సమయంలో తమ హాస్టల్ రూములకు రప్పించి వారికి బలవంతంగా మద్యం పోసి... సిగరెట్‌లు తాగించినట్లు తేలింది. దీంతో మానసిక వేదనకు గురైన బాధిత విద్యార్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వైద్య విద్యా సంచాలకుల (డీఎంఈ) కార్యాలయ అధికార వర్గాలు చేపట్టిన విచారణలో విస్మయకర నిజాలు వెలుగుచూశాయి. కొందరిని బట్టలు విప్పించి డ్యాన్స్‌లు చేయించారని కూడా అంటున్నారు. బూతులు తిడుతూ, బాధితులతో కూడా బూతులు మాట్లాడించారని తేలింది. కాగా, కొందరు విద్యార్థినులను కూడా ర్యాగింగ్ చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇది వాస్తవమేనా కాదా అన్న దానిపై అధికారులు విచారణ చేస్తున్నారు. కాగా ఈ ర్యాగింగ్ ఉదంతంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అన్ని మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్‌పై ఉక్కుపాదం మోపాలని వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్

- మిగతా 2వ పేజీలో

# ఒక్కో కార్మికుడికి రూ. 2.64 లక్షలు

**ఉద్యోగులకు గరిష్టంగా రూ. 6 లక్షలు..**
**సింగరేణి కార్మికుల ఖాతాల్లో 21న వేతన బకాయిలు జమ**



**ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం:** కార్మికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వేతన బకాయిలపై సింగరేణి సంస్థ మంగళవారం కీలక ప్రకటన చేసింది. సింగరేణిలో జాతీయ బొగ్గు గనుల వేతన ఒప్పందం అమలు అవు తున్న విషయం తెలిసిందే. పదో వేజ్‌బోర్డు కాలపరిమితి 2021 జూలై 1తో ముగిసింది. అప్పటి నుంచి 11వ బోర్డు అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 2021 జూలై నుంచి 2023 మే 31 వరకు మొత్తం 22 నెలలకు సంబ్యంధించి ఉద్యోగులు, కార్మికులకు పెరిగిన వేతన బకా యిలు చెల్లించాల్సి ఉంది. దీనిపై కార్మిక సంఘాలు క్రమం తప్పకుండా యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ క్రమంలో 11వ వేజ్‌బో ర్డు వేతన బకాయిలు ఈనెల 21న చెల్లిస్తామని సింగరేణి ప్రకటించింది. ఆరు జిల్లాల పరిధిలోని 11 ఏరియాల్లో పని చేస్తున్న 42 వేల మందికి పైగా ఉన్న ఉద్యోగులు, కార్మికుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఈ బకాయిల మొత్తం జమచేస్తారు. ఇందుకు సంస్థ

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర ఒక్క శాతమే..

### తెలంగాణ వచ్చిన తర్వాత మీ నాన్న అసెంబ్లీలో ఏం మాట్లాడాడో తెలుసుకో

**మీ ఫ్యామిలీ అంతా వెళ్లి సోనియాతో గ్రూప్ ఫోటో ఎందుకు?**

**కాంగ్రెస్ జోలికొస్తే ఊరుకోం..**
**మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై ఎంపీ కోమటిరెడ్డి ఫైర్**

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లుతాయని తెలిసే తెలంగాణ ప్రకటించారని, సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారంటే భారతదేశానికి బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ఇచ్చారని చెప్పినంత దరిద్రంగా ఉంటుందని రాష్ట్ర మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 2

## బీజేపీలోకి అజ్మీరా చందూలాల్ కుమారుడు

**హైదరాబాద్:** మాజీ మంత్రి, దివంగత అజ్మీరా చందూలాల్ కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు అజ్మీరా ప్రహ్లాద్ బీజేపీలో చేరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, జాతీయ కార్యవర్గసభ్యుడు గరికపాటి మోహన్‌రావుల సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈటల రాజేందర్, ప్రహ్లాద్‌కు కాషాయకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ 2

## రాజ్యాధికారంతోనే దళితులకు న్యాయం: ప్రవీణ్‌కుమార్

**పంజగుట్ట:** తరతరాలు గా అణచివేతకు గురైన దళితులకు రాజకీయ అధికారం దక్కితేనే విముక్తి లభిస్తుందని, దానికి ఓటే వజ్రాయుధమని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ రాష్ట్ర చర్మ పరిశ్రమ(లిడ్‌క్యాప్), దళిత అసైన్డ్ భూములను రక్షించుకుందాం'అనే అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా లిడ్‌క్యాప్ కోసం 2

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 13, సెప్టెంబరు, 2023

# బీజేపీ ప్రచార నిర్వహణకు 300 కాల్ సెంటర్లు

## దేశవ్యాప్తంగా 10 జోన్లకు ఏర్పాటు!

## తెలంగాణ-ఏపీ జోన్ ఇన్‌చార్జిగా అమిత్ థాకర్

**న్యూఢిల్లీ:** రానున్న లోక్‌సభ ఎన్నికల ప్రచార నిర్వహణకు బీజేపీ భారీగా ఏర్పాట్లు చేస్తోంది. దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రచార అంశాలను రూపొందించడం, ఓటర్లను ఆకట్టుకునే కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యాలుగా 300 కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. దేశాన్ని 10 జోన్లుగా విభజించించి, ప్రతి 27 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకటి చొప్పున కాల్ సెంటర్‌ను నిర్వహించనుంది. ఇవి ఓటర్లకు నిత్యం ఫోన్ చేసి మేనిఫెస్టోను వివరిస్తాయని బీజేపీ కీలక నేత ఒకరు తెలిపారు. పది జోన్లకు ఒకరు చొప్పున ఇన్‌చార్జిల నియామకాలను పూర్తి చేసిన పార్టీ అధిష్టానం తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ జోన్ ఇన్‌చార్జిగా గుజరాత్ ఎమ్మెల్యే అమిత్ థాకర్‌ను నియమించింది. మధ్యప్రదేశ్–ఛత్తీస్‌గఢ్ జోన్‌కు బిహార్ బీజేపీ నేత దేవేశ్ కుమార్, ఉత్తరప్రదేశ్– ఉత్తరాఖండ్ ఇన్‌చార్జిగా ఢిల్లీ బీజేపీ ఉపాధ్యక్షు డు రాజీవ్ బబ్బర్‌ను నియమించారు. ఈ నేతలు కేంద్ర కార్యాలయంలోని ఐదుగురు ముఖ్యనేతలు, రాష్ట్రాల పరిధిలో కాల్‌సెంటర్ల ఇన్‌చార్జిలను కలుపుకొని ప్రచారాన్ని పర్యవేక్షించనున్నారు.

# రేవంత్‌ను కలసిన జిట్టా

## మాజీ ఎమ్మెల్యే యెన్నంతో కలసి పీసీసీ చీఫ్‌తో భేటీ



**హైదరాబాద్:** భువనగిరి నియోజకవర్గానికి చెందిన జిట్టా బాలకృష్ణారెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలి శారు. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని రేవంత్ నివాసానికి మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలసి వెళ్లిన జిట్టా, రేవంత్‌తో చాలా సేపు మాట్లాడారు. ఈనెల 17న తు క్కుగూడలో జరిగే బహిరంగసభలో జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మక్తల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీపీలు హనుమంతు, శ్రీనివా స్‌రెడ్డి, సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఎంపీపీ రఘుమారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు.

# అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలి



**హైదరాబాద్:** ఈ నెల 17న సమైక్యతా దినోత్సవం కాకుండా అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. వేలాదిమంది యువకులు, మహిళలు పెద్దఎత్తున నిజాంపై పోరాడితే.. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతే.. సమైక్యతా దినోత్సవం ఎలా అవుతుందని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. హైదరాబాద్ ముక్తి దివస్ పేరిట కర్ణాటక, మహారాష్ట్రల్లో ఉత్సవాలు నిర్వహిస్తుంటే.. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. మంగళవారం కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. గతేడాది మాదిరిగా ఈ ఏడాది 17న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న విమోచన దినోత్సవంలో కేంద హోంమంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఇందులో పాల్గొనా లని తెలంగాణతో సహా కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ స్టేట్ విమోచనకు సంబంధించి చారిత్రక పరిణామాలకు సజీవ సాక్ష్యంగా నిలిచిన బొల్లారం రాష్ట్రపతి నిలయంలోనూ ఈ సారి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వర్చువల్‌గా పాల్గొంటారని వెల్లడించారు.

### ఎంఐఎంకు కేసీఆర్ లొంగిపోయి.. విమోచన దినోత్సవాన్ని కాలరాస్తున్నారు

కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలతో, మజ్లిస్‌కు వంతపాడుతూ సీఎం కేసీఆర్ విమోచన దినోత్సవ చరిత్రను కాలరాస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అనుమతి ఉంటేనే కేసీఆర్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని ఎద్దేవా చేశారు. విమోచన దినోత్సవం నిర్వహించని మొదటి ద్రోహి కాంగ్రెస్ అయితే.. రెండో ద్రోహి బీఆర్ఎస్ అని మండిపడ్డారు. ”తెలంగాణ విమోచన దినోత్సవాలను ఎందుకు అధికారికంగా జరపడం లేదు? ఎంఐఎంకు లొంగిపోయి, తెలంగాణ అస్థిత్వాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని” 2007లో నాటి అధికార కాంగ్రెస్‌ను ప్రశ్నించిన కేసీఆర్… మరి ఇప్పుడెందుకు అధికారికంగా నిర్వహించడం లేదని ప్రశ్నించారు. చరిత్రను ఈ తరానికి అందించడంలో కాంగ్రెస్ కుట్ర చేస్తే.. ఇప్పుడు ఎంఐఎంకు కేసీఆర్ లొంగిపోయి విమోచన దినోత్సవ చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు.

### బాబు అరెస్టుపై నో కామెంట్

ఏపీ మాజీ సీఎం చంద్రబాబు అరెస్ట్‌పై ఓ విలేకరి ప్రశ్నించగా ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే అరెస్ట్ చేశారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పేర్కొన్నారని, ఐతే దానికి సంబంధించిన పూర్తి సమాచారం తమ వద్ద లేదని కిషన్‌రెడ్డి బదులిచ్చారు.

### గ్రౌండ్ ఇవ్వలేదనడం మూరత్వం

తమకు గ్రౌండ్ ఇవ్వలేదని కొందరు(కాంగ్రెస్ పార్టీ నేతలనుద్దేశించి) మూరత్వంతో ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేంద్రం ఆధ్వర్యంలో అక్కడ విమో చన దినోత్సవాలను నిర్వహించుకోవాలని నిర్ణయిస్తే.. దాన్ని అడ్డుకునేలా కాంగ్రెస్, ఇతర పార్టీలు కుట్ర చేస్తున్నాయని నిందించారు. విమోచన ఉత్సవాలు నిర్వహించాల్సిందిగా.. రాష్ట్రంలోని సర్పంచ్ లకు లేఖలు రాస్తున్నట్టు తెలిపారు.

# తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర ఒక్క శాతమే..

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2014లో అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడారో కేటీఆర్ తెలుసుకుని మాట్లాడాలని, పనికిమాలిన మాటలు మాట్లాడవద్దని హితవు పలికారు. సోనియా లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదని, ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఇది నిజమని నాడు కేసీఆర్ ఆన్ రికార్డు వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. గాంధీభవన్‌లో ఎంపీ కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు.

**వైఎస్సార్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడే తెలంగాణ కావాలని..:** ‘మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారం భించిందే కాంగ్రెస్ పార్టీ. వైఎస్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు నాతో సహా 41 మంది ఎమ్మెల్యేలం తెలంగాణ కావాలని అడిగినందుకే ప్రణబ్‌ముఖర్జీ కమిటీ వేశారు. అప్పుడు కేటీఆర్ రాజకీయాల్లో లేడు. అమెరికాలో ఉన్నాడు. ఆ తర్వాత కేసీఆర్‌కు చంద్రబాబు మంత్రిపదవి ఇవ్వలేదని తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించాడు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని, కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఊరుకోం.’ అని కోమటిరెడ్డి హెచ్చరించారు.

**వాళ్లకు టికెట్లు క్యాన్సిల్ చేయండి:** కట్టె పట్టుకుని తెలంగాణ ఉద్యమకారులను కొట్టిన దానం నాగేందర్, కేసీఆర్‌ను ఫుట్‌బాల్‌లా తంతానన్న తలసాని శ్రీనివాస్ యాదవ్, పట్నం మహేందర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, మాగంటి గోపీనాథ్, అరికెపూడి గాంధీ… ఇలా చెప్పుకుంటూ పోతే చిట్టా చాలా ఉందని, ఈ మంత్రులను ముందు కేబినెట్ నుంచి తొలగించి, తెలంగాణ ఉద్యమ ద్రోహులకు ఇచ్చిన టికెట్లను క్యాన్సిల్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీల్లో 65 ఏళ్లకు రిటైర్మెంట్

**ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**పదవీ విరమణ పొందిన సిబ్బందికి ఆర్థిక సాయం**
**టీచర్లు, హెల్పర్లకు రూ.2 లక్షల బీమా సౌకర్యం**
**రిటైర్ అయిన మరుసటి నెల నుంచి ఆసరా పెన్షన్**
**3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాల అప్‌గ్రేడేషన్**
**వేర్వేరు ఉత్తర్వులు జారీ**



**హైదరాబాద్/ వెంగళరావు నగర్:** రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీ విరమణ వయసును 65 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. అదేవిధంగా పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్‌కు లక్ష రూపాయలు, మినీ అంగన్‌వాడీ టీచర్ లేదా హెల్పర్‌కు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించనుంది. పదవీ విరమణ పొందిన మరుసటి నెల నుంచి ఆసరా పెన్షన్ కూడా అమలు చేయనుంది. 50 సంవత్సరాలలోపు ఉన్న అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు రూ.2 లక్షల బీమా సౌకర్యం కల్పించనుంది. సర్వీసులో ఉన్న అంగన్‌వాడీ టీచర్ మరణిస్తే రూ.20 వేలు, మినీ అంగన్‌వాడీ టీచర్/హెల్పర్‌కు రూ.10 వేలు దహన సంస్కారాల నిమిత్తం అందజేయనుంది. మరోవైపు రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చింది. ఈ మేరకు రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి భారతి హోలికేరి వేర్వేరు ఉత్తర్వులు జారీ చేశారు.

**ప్రతినెలా 14లోపు వేతనాలు: మంత్రి సత్యవతి రాథోడ్**

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రతినెలా 14వ తేదీలోపు వేతనాలు అందిస్తున్నట్లు మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అంగన్‌వాడీల సంక్షేమం, అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ.13,650, మినీ అంగన్‌వాడీ టీచర్లకు రూ.7,800, హెల్పర్లకు రూ.7,800 చొప్పున వేతనాలు ఇస్తున్నామన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేని అంశాలను అమలు చేయాలని కోరుతూ సమ్మెకు దిగడం న్యాయసమ్మతం కాదన్నారు. ఆయా డిమాండ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతుందని, తక్షణమే సమ్మె విరమించి విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ ఉన్నతాధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంగన్‌వాడీలతో కలసి సహపంక్తి భోజనం చేశారు.

# మద్యం పోసి... సిగరెట్లు తాగించి

(మొదటి పేజీ తరువాయి)

కాలేజీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**ర్యాగింగ్ నిరోధక కమిటీల పటిష్టం…:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల ఒకటో తేదీ నుంచి ఎంబీబీఎస్ మొదటి ఏడాది తరగతులు ప్రారంభమయ్యాయి. దీంతో కొన్నిచోట్ల కొందరు సీని యర్ విద్యార్థులు మొదటి ఏడాది విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడుతున్న ఘటనలు అధికా రుల దృష్టికి వచ్చాయి. ప్రైవేట్ మెడికల్ కాలేజీ ల్లోనూ ఇలాంటివి జరుగుతున్నట్లు తెలిసింది. అయితే ర్యాగింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్న భావనతో చూసీచూడనట్లుగా వదిలేశారు. కానీ గాంధీ ఘటన నేపథ్యంలో ఇకపై ర్యాగింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంఈ కార్యాలయం ఆదేశించింది. అన్ని మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలను పటిష్టం చేయాలని, ఇప్పటికీ లేకుంటే తక్షణమే ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, హాస్టళ్ల వద్ద రాత్రి వేళ నిఘా పెంచాలని సూచించింది. మరోవైపు ర్యాగింగ్‌కు గురైన విద్యార్థుల ఫిర్యాదు నిమిత్తం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు, ఈ మెయిల్ ఐడీని రూపొందించాలని కూడా డీఎంఈ కార్యాలయ అధికారులు యోచిస్తున్నారు.

# తెలంగాణలోనూ ‘గృహాలక్ష్మి’?

**కర్ణాటకలో ఓట్ల వర్షం కురిపించిన పథకంపై**
**హామీ ఇచ్చే యోచనలో కాంగ్రెస్ పార్టీ**
**ఈ పథకం కింద ప్రతి మహిళకు**
**నెలకు రూ. 2 వేల సాయం**
**రూ. 2 లక్షల రైతు రుణమాఫీ,**
**రూ. 4 వేల పింఛన్ కూడా ...**
**బీసీలు, మైనార్టీల కోసం మరో రెండు పథకాలు**
**సోనియా ప్రకటించే ఐదు గ్యారంటీ**
**కార్డు స్కీంలపై టీపీసీసీ ముమ్మర కసరత్తు**




**హైదరాబాద్:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మహిళల ఓట్ల వర్షం కురిపించిన ‘గృహలక్ష్మి’ పథకాన్ని తెలంగాణలోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఈనెల 17వ తేదీన తుక్కుగూడలో నిర్వహించే భారీ బహిరంగ సభ వేదికగా ఈ పథకాన్ని సోనియా గాంధీ చేత ప్రకటింపజేయాలని యోచిస్తోంది. కుటుంబ యజమాని హోదాలో ప్రతి మహిళకు నెలకు రూ.2వేల నగదు సాయం చేయడం ద్వారా పెరిగిన గ్యాస్, నిత్యావసరాల ధరలను సర్దుబాటు చేసుకునేందుకు వీలుగా ఈ పథకాన్ని అమలు చేసి మహిళలకు అండగా నిలుస్తామని ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల్లో అధికారం లోకి రావడమే ధ్యేయంగా హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఐదు గ్యారంటీ కార్డు స్కీంల సంప్రదాయాన్ని తెలంగాణలోనూ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ ఐదు గ్యారంటీ కార్డు స్కీంలలో ఏయే పథకాలను ప్రకటించాలన్న దానిపై టీపీసీసీ పెద్ద కసరత్తే చేస్తోంది.

### ఓటు బ్యాంకు బ్రేక్ చేయాల్సిందే..!

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై క్షేత్రస్థాయిలో తీవ్ర వ్యతిరేకత ఉందనే అంచనాల్లో కాంగ్రెస్ పార్టీ ఉంది. వరుసగా మూడోసారి బీఆర్ఎస్‌కు ఓటేయాల్సి రావడం కూడా ప్రజలను ఆలోచింప చేస్తోందని కూడా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కానీ, పింఛన్, రైతుబంధు, కేసీఆర్ కిట్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాల ద్వారా మహిళలు పెద్ద స్థాయిలోనే లబ్ధి పొందుతున్నారు. ప్రత్యక్ష రాజకీయాలు పెద్దగా పట్టని గ్రామీణ మహిళా లోకం ఆలోచనలు ఎలా ఉంటాయనే గుబులు కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచీ వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రూ.500కే గ్యాస్‌సిలిండర్ ఇస్తామని ప్రకటించడం ద్వారా మహిళలను ఆకర్షించాలని భావించింది. అయితే, ఈ కార్యక్రమం అమలు కోసం నిన్న మొన్నటి వరకు రూ.1,100 ఉన్న వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500కు ఇవ్వాలంటే ఆ మేరకు రూ.600 నగదు బదిలీ జరగాల్సి ఉంటుంది. ఎలాగూ నగదు బదిలీ చేయాల్సినందున కర్ణాటక తరహాలో రూ.2వేల నగదు సాయం అందించే గృహలక్ష్మి లాంటి పథకాన్ని ప్రకటిస్తే గంపగుత్తగా మహిళల ఓట్లు పొందే అవకాశముందని భావిస్తోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును కచ్చితంగా బ్రేక్ చేయవచ్చనే ఆలోచనతోనే ఈ పథకాన్ని గ్యారంటీ కార్డు స్కీంలలో పొందుపర్చనున్నట్టు తెలుస్తోంది. ఇక, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, నెలకు రూ. 4 వేల పింఛన్ పథకాలను ఐదు స్కీంలలో చేరుస్తామని, మిగిలిన రెండింటిలో ఒకటి బీసీ వర్గాలకు, మరొకటి మైనార్టీ వర్గాలకు లేదంటే ఎస్సీ, ఎస్టీల కోసం ప్రకటించే అవకాశముందని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### రూ. లక్ష కోట్ల పైనే ఆదా చేయొచ్చు..

దీనిపై టీపీసీసీ ముఖ్య నేత ఒకరు మాట్లాడుతూ ‘కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి రూ.లక్ష కోట్లు పెట్టారు. ఇప్పుడు ఆ ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు. ఈ డబ్బులన్నింటినీ సంక్షేమ పథకాలకు అమలు చేస్తే ఐదేళ్ల సంక్షేమ పాలన వర్ధిల్లుతుంది. వీటికి తోడు సెక్రటేరియట్‌కు పెట్టిన రూ.1,500 కోట్లు, మిషన్‌భగీరథకు వెచ్చించిన రూ.45 వేల కోట్లు… ఇలా లెక్కపెట్టుకుంటూ పోతే కమీషన్ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మరో లక్ష కోట్ల రూపాయలను ఆదా చేయవచ్చు. ఆ నిధులతో సంక్షేమాన్ని డబుల్ ఇంజిన్‌తో ముందుకు తీసుకెళ్లవచ్చు. పథకాలను ఆషామాషీగా ప్రకటించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదు. నాడు రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ నుంచి నేటి కర్ణాటక పథకాల అమలు వరకు కాంగ్రెస్ చెప్పిందే చేస్తుంది. అన్ని లెక్కలు కట్టిన తర్వాతే ఈ పథకాలపై ప్రజలకు హామీ ఇస్తున్నాం. అందుకే తుక్కుగూడ సభలో సోనియాగాంధీ చేత ఐదు గ్యారంటీ స్కీంలపై హామీ ఇప్పించబోతున్నాం. సోనియా హామీ ఇచ్చిన విధంగా తెలంగాణ ఎలా ఇచ్చారో ఈ హామీలను కూడా అలాగే నిజం చేస్తామనే భరోసా ప్రజల్లో కల్పిస్తాం.’ అని వ్యాఖ్యానించారు.

### నిధుల సమీకరణ ఎలా?

కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తున్న పథకాలు అమల య్యేవి కావని, అధికారంలోకి వచ్చే అవకాశా లు లేనందునే రోజుకో డిక్లరేషన్‌ను ప్రకటిస్తు న్నారని బీఆర్ఎస్, బీజేపీలు విమర్శిస్తున్నాయి. అర్థం లేకుండా పథకాలు ప్రకటిస్తున్నారని, ఇవన్నీ ఇచ్చాక అభివృద్ధి ఎలా చేస్తారనే ప్రశ్న కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే, ఇందుకు దీటైన సమాధానం తమ దగ్గర ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. తాము మొదటి నుంచీ ఆరోపిస్తున్న విధంగా పాలనలో అవినీతిని నిర్మూలించి, రిటైరయిన వారికి నామినేటెడ్ పదవుల పేరిట కోట్ల రూపాయల జీతాలను నివారిస్తే తమ పథకాల అమలు అసాధ్యమేమీ కాదని వారంటున్నారు. అలాగే పథకాల అమలులో పారదర్శకతతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, నిధులను సద్వినియోగం చేసుకుంటే ఆయా పథకాలను ఇబ్బంది లేకుండా అమలు చేయొచ్చని చెబుతున్నారు.

# బీజేపీలోకి అజ్మీరా చందూలాల్ కుమారుడు

(మొదటి పేజీ తరువాయి)



బీజేపీ అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇస్తుందన్నారు. కేంద్ర కేబినెట్‌లోని 75 మంది మంత్రుల్లో 27 మంది బీసీలు, 12 మంది ఎస్సీలు, 8 మంది గిరిజనులు ఉన్నారని, బీజేపీ ప్రభుత్వంతోనే ఇది సాధ్యమైందని చెప్పారు. అలాగే ఆదివాసీ మహిళకు అత్యున్నత రాష్ట్రపతి పదవి ఇచ్చింది కూడా బీజేపీనేనన్నారు. పార్టీ మారితే పెన్షన్ తీసేస్తామని బెదిరించడం సరికాదని, పెన్షన్ డబ్బులు ప్రజలవే తప్ప సీఎం కేసీఆర్ ఇంట్లో నుంచి ఇవ్వడం లేదని ఈటల మండిపడ్డారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక ఈ రాష్ట్రానికి ఒక సంకేతం ఇచ్చిందని, కేసీఆర్ డబ్బు సంచులు, మందు సీసాలకు ప్రజలు లొంగకుండా తనను గెలిపించారని అన్నారు.

# ఒక్కో కార్మికుడికి రూ. 2.64 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,720 కోట్లు కేటాయించింది.

**కనిష్టంగా రూ.2.60 లక్షలు**

సింగరేణిలో ప్రారంభ వేతనం పదో వేజ్‌బో ర్డులో రూ. 25,000 ఉండగా 11వ వేజ్‌బోర్డ్‌లో ఇది రూ. 37,000కు చేరుకుంది. సీనియర్ విభాగంలో గరిష్ట వేతనం రూ.76వేల నుంచి రూ.90 వేలకు పైగా చేరుకుంది. దీంతో ఒక్కో కార్మికుడు పొందే వేతనాల బకాయిల మొత్తం కనిష్టంగా రూ. 2.64 లక్షలు ఉండగా, గరిష్టంగా రూ.3.08 లక్షల వరకు ఉంటుంది. ఇక ఉద్యోగుల విషయంలో గరిష్టంగా రూ.6 లక్షల వరకు వేతన బకాయిలు అందనున్నాయి.

# షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన కేసీఆర్.. ఎన్నికల ఫలితాలు వెలువడగానే వారికి వెన్నుపోటు పొడిచి దగా చేశారని ధ్వజమెత్తారు. దళితబంధు పేరుతో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ నెల 17న పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలు రాక తెలంగాణ యువత కన్నీరు పెడు తోందని ఈటల రాజేందర్ ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి దప్పుకొట్టి కార్యకర్తల్లో జోష్ నింపారు. కాగా, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబ పాలనను అంతమొందించడానికి బీఆర్ఎస్‌ను, దేశంలో గాంధీ కుటుంబ పాలన రాకుండా కాంగ్రెస్‌ను ఓడించాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేవైఎం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ డీఎన్ఏ ఒక్కటేనన్నారు. బుధ, గురువారాల్లో నిరుద్యోగ దీక్ష, 15న హైదరాబాద్–పరకాల బైక్ ర్యాలీ ఉంటాయని తెలిపారు.

# రాజ్యాధికారంతోనే దళితులకు న్యాయం: ప్రవీణ్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించిన వందల ఎకరాల భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటోందని ఆరోపించారు. లిడ్‌క్యాప్ ద్వారా చర్మకారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి లెదర్ ఇండస్ట్రీ స్టార్టప్ కంపెనీలకు తోడ్పాటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ కింద హైటెక్ సిటీలో 7 ఎకరాల స్థలంలో స్కూల్ కట్టిద్దామని తాను అప్పట్లో ప్రయత్నిస్తే ముఖ్యమంత్రి ఆపారని, మరోమంత్రి వచ్చి ఏం కావాలో తీసుకో ఈ భూమిని వదిలెయ్యి అన్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి కృష్ణప్రసాద్, లిడ్‌క్యాప్, పూసపాటి శ్రీనివాస్ మాట్లాడారు.




# రంగురంగుల దీపాలతో కాంతులీలిన ఆర్ట్స్ కళాశాల

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) ఎన్నో చారిత్రక పోరాటాలు, వైభవానికి ప్రతీకగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల రంగురంగుల విద్యుద్దీపాలతో కళకళలాడుతోంది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిధులతో చారిత్రక ఆర్ట్స్ కళాశాలకు రూ. 12 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన డైనమిక్ లైటింగ్ సిస్టంను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రంలో పర్యాటకుల సంఖ్య తగ్గిందని అన్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చారిత్రక కట్టడాలు, ఇతర పర్యాటక ప్రదేశాలను మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందులో భాగంగానే ఆర్ట్స్ కళాశాలకు ఈ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పూర్తి స్థాయిలో గ్రాఫిక్స్ ద్వారా వర్సిటీ చరిత్ర, ఇక్కడ చదివిన ప్రముఖుల వివరాలు, గోరేటి వెంకన్న పాటలతో వీడియోలు సిద్ధం. చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవమైన ఈ నెల 27న ఆ వీడియోలను సైతం ప్రారంభిస్తామని ప్రకటించారు. త్వరలో ఉస్మానియా యూనివర్సిటీలో కేంద్రప్రభుత్వ నిధులతో రెండు హాస్టళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. రూ.7.5 కోట్లతో బాలుర హాస్టల్, రూ.7.5 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మిస్తామని చెప్పారు. తన శాఖ పరిధిలో అవకాశం ఉన్న మేరకు నిధులు విడుదల చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇప్పటికే చార్మినార్కు లైటింగ్ సిస్టమ్ను ఏర్పాటు చేశామని, గోల్కొండ కోటకు లైటింగ్ సిస్టమ్ ఏర్పాట్లు పనులు జరుగుతున్నాయని చెప్పారు. సంగీత నాటక అకాడమీకి దక్షిణ భారతదేశంలో ఎటువంటి శాఖ లేదని, హైదరాబాద్లో దానిని ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే ఉప్పల్ ప్రాంతంలో నేషనల్ సైన్స్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. కల్చరల్ సెంటర్ ఒకటి మంజూరైందని చెప్పారు. ఇప్పటికే ఓయూలో కేంద్రప్రభుత్వ నిధులు రూ.13 కోట్లతో మహిళలకు ప్రత్యేక స్విమ్మింగ్పూల్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, బాస్కెట్ బాల్ గ్రౌండ్ ఏర్పాటు చేశామని, అవి వచ్చే నెలలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని కిషన్రెడ్డికి చురక అంటించారు. రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలను మరిన్ని గుర్తించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ఏవీఎన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు, వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఆర్ట్స్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు



## డివిజన్ పరిధిలో ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

### బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్ :సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతలు తప్పని సరిగా పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో భాగంగా అన్ని ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా మంగళవారం మస్జిద్ గల్లీలో రూ. 18.లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ప్రతి కాలనీలో నాణ్యమైన రోడ్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లను సాధ్యమయినంత త్వరగా మన్నికతో నిర్మించాలని కాంట్రాక్టర్కు కార్పొరేటర్ ఆదేశించారు. డివిజన్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నయని రోడ్డు పనులకు స్థానికులు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, నాయకులు బాలకృష్ణ, ఎం సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ సోఫీ, మరియు స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ లో పలు కాలనీలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మంగళవారం పర్యటించారు. కార్యకర్తలతో, నాయకులతో కాలనీలు సందర్శించి, వారు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని, ఏ కష్టంలోనైనా తోడుగా ఉంటానని తెలిపారు. వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, మన ప్రభుత్వంలో అన్ని సమస్యలను పరిష్కరించు కుందామన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసి కూకట్ పల్లి గడ్డపై బీజేపీ జెండాను ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కార్యకర్తలతో అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, ఎస్సీ మొర్చ జిల్లా సెక్రెటరీ కొత్తూరి రమేష్, బక్కారెడ్డి, బస్వరాజ్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ వార్త విని జీర్ణించుకోలేక టీడీపీ నేత గుండెపోటుతో మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్



కూకట్పల్లి : సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ వార్తతో ఆపార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక తీవ్రమనస్థాపంతో ప్రతిపక్షనేత అరెస్టను తట్టుకోలేక వివేకానంద నగర కాలనీ వాస్తవ్యులు, బాలాజీ నిలయం అపార్ట్మెంట్ లో నీవసిస్తున్న వెంకటేశ్వరా రావు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ మరియు టీటీడీపి నాయకులు మరియు తెలుగు యువత నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

## నీలం మధు రాకతో జన సంద్రమైన రుద్రారం మల్లికార్జున నగర్ కాలనీ



పటాన్ చెరు: మండలం రుద్రారం గ్రామ మల్లికార్జున్ నగర్ కాలనీలో 14వ వార్డు సభ్యులు మన్నె ప్రభు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమానికి నీలం మధు ముదిరాజ్ రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిలు గా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ కి ఘన స్వాగతం పలికారు. ఎన్ఎంఆర్ యువసేన ద్వారా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు కదులుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్, సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు మన్నే ప్రభు, వంశీ, అల్లూరి ప్రభు, గ్రామ నాయకులు సత్యా నారాయణ రెడ్డి, మహేష్, ప్రశాంత్,నరేష్,సతీష్,నాగరాజు, చింటు,శ్రీను,వంశీ,పాండు, కాలనీ వాసులు, NMR యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ పోలీసులపై దాడి కేసులో ముగ్గురికి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శిక్ష ఖరారు

### నిందితులకు 3 సం.రాల జైలుశిక్ష...రూ.1000 ల జరిమానా

హైదరాబాద్ :సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) హైదరాబాద్ ఈస్ట్ జోన్ పరిధిలో విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన నిందితులకు 3.సం.రాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ1000ల జరిమానా విధిస్తూ నాల్గవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎం రాజు తీర్పునిచ్చారు. సహాయక పబ్లిక్ ప్రాసిక్యూటర్ పబ్బ సందీప్ కథనం ప్రకారం 2016 ఏప్రిల్ 23న ఉదయం కాచిగూడ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అబ్దుల్ సనుల్లా, హోంగార్డ్ పెద్దిరాజులు తిలక్ నగర్ లోని శివాలయం ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తున్నారు. అదే సమయంలో పెండ్లి ఊరేగింపు ముగిసిన తరువాత కొందరు గొడవ పడుతున్న నేపథ్యంలో వారి వద్ద కు వెళ్లి ఎందుకు గొడవ పడుతున్నారని ప్రశ్నించిన పోలీసులను మద్యం మత్తులో ఉన్న నిందితులు గట్టిగా అరుస్తూ పోలీసుల చేతిలోని లాఠీలను బలవంతంగా లాక్కొని హోంగార్డ్ పెద్దిరాజు తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసిన కాచిగూడ పోలీసులు కోర్టులో హాజరుపరచగా కేసు దర్యాప్తు జరిపి చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన ఇరు పక్షాల వాదోప వాదనలు విన్న మెజిస్ట్రేట్ సెక్షన్ 332 ఐపిసి సెక్షన్ కింద నిందితులు బి. కీర్తి కుమార్, జి ప్రవీణ్ కుమార్, కె. శ్రావణ్ లకు 3సం.ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా మొదటి ముద్దాయి బి. బాలకృష్ణ కేసు విచారణ సమయంలో మృతి చెందినట్లు గమనించాల్సి ఉందని తెలిపారు



రుద్రారంలో శ్రీకాంత్ గౌడ్ మరియు రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో

## అమ్మవారి పలారం బండి కార్యక్రమం

పటాన్చెరు: ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ యువ నాయకులు విక్రం రెడ్డి రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి ఎంపిటిసిలు వార్డు సభ్యులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రవికాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ సందీప్ గౌడ్ మరియు వారి సంఘ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కిషన్ రెడ్డి పర్యటనతో ఓయూలో బీజేపీ నేతల ఫ్లెక్సీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫ్లెక్సీలు చించిన విద్యార్థులు

### అడ్డుకుని అదుపులోకి తీసుకున్న పోలీసులు



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల భవనానికి ఏర్పాటు చేసిన డైనమిక్ లైటింగ్ సిస్టం ప్రారంభం నేపథ్యంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్రెడ్డి వస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అధికారిక కార్యక్రమంలో పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై విద్యార్థులు మండిపడ్డారు. ఎటువంటి ప్రొటోకాల్ లేకుండా, అది కూడా పార్టీ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ పలువురు విద్యార్థి నాయకులు ఫ్లెక్సీని చించివేశారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన విద్యాసంస్థలో పార్టీల ఫ్లెక్సీలను ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. దీనిని ఓయూ అధికారులు అనుమతించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

## పేద విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్పల్లి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మంగళవారం కూకట్ పల్లి డివిజన్లోని కూకట్ పల్లి గ్రామం యాదవ బస్తి, కుమ్మరి బస్తి మొదలగు ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందిస్తున్న నేపద్యంలో కూకట్ పల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు. కూకట్ పల్లిలో జరిగిన అభివృద్ధి కి మహిళలు పెద్ద ఎత్తున నిరాజనాలు పలికారు. యాదవ బస్తీలో పొట్టేళ్లు, దున్నలతో వారి సంప్రదాయాన్ని కనుగుణంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు స్వాగతం పలికారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుట్టు శిక్షణ కేంద్రాల ఏర్పాటు

### ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



ఫతే నగర్, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్, బాలానగర్ డివిజన్ల పరధిలో శాంతి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కేంద్రాన్ని మంగళవారం స్థానిక కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఈ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను రాజు కాలనీ, గౌతమ్ నగర్ మరియు ఇందిరా గాంధీపురంలో ఏర్పాటు చేసి దాదాపు 200 మంది మహిళలకు శిక్షణ ఇచ్చి స్వతహాగా ఉపాధి అవకాశాలు కల్పించి కుటుంబంలో సమాజంలో ఆర్థికంగా రాణించి ఉన్నతంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో రాణించాలంటే ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అప్పుడే రాణిస్తారన్నారు. స్వయం శక్తితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు ఉన్న అవకాశాలన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుట్టుశిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పోందుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలతోపాటు స్వచ్ఛంద సంస్థలు పేదల అభివృద్ధికి సహాకారం అందించటం అభినందనీయ మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు జరుపుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో కుట్టు మిషన్లు మరియు స్వయం ఉపాధి కొరకు యూనిట్ నెలకోల్పాలన్నా కూడా ప్రభుత్వం నుంచి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, డేనియల్, స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ లో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ గులాభీ కండువా కప్పుకున్న సీనియర్ నేతలు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క స్వామి, కర్క సాయి ప్రసాద్ లు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తుందని, దానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్, జెల్ల రాము, పాతపల్లి కృష్ణ, జెల్ల సురేష్, బొమ్మర్తి మల్లేష్, పి.శివశంకర్, బి.విజయ్, నరేష్,టీంకు, సాయి పాల్గొన్నారు.



## MLR ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డికి ఘన సన్మానం

దుండిగల్: దుండిగల్‌లోని MLR ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డికి ఆస్ట్రేలియా మంత్రి ఎన్వర్ ఏర్డోగాన్, ఘన సన్మానం చేశారు. శ్రీ మర్రి లక్ష్మణ్ రెడ్డి గారు విద్యారంగానికి మరియు క్రీడ రంగానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం చేశారు అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రామ్ కట్టెల, డైరెక్టర్ ఆఫ్ ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్‌లు మరియు ఆస్ట్రేలియా తెలుగు కమ్యూనిటీ ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా MLRIT కళాశాల కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీనివాస రావులు హర్షం వ్యక్తం చేశారు. మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మర్రి లక్ష్మణ్ రెడ్డి క్రీడలకు మరియూ విద్యారంగానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా నేడు సన్మానం అందుకున్నారు అని ఇది తనకు ఎంతో ఆనందాన్ని కలిగస్తోందని అని తెలిపారు.



## బిఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీతాల చెల్లింపు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న గణితం ఉపాధ్యాయురాలు శ్రీ లక్ష్మీ,ఆయా రత్నమ్మ కి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారికి ఉప్పల్ నియోజకవర్గ టిఆర్ఎస్ హాలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారు జీతాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్,డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, హెడ్ మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతపూర్ స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ & ఫ్రేషర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో మీకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సురేశ్ గౌడ్, ప్రిన్సిపల్ విజయ లక్ష్మీ,కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సౌకర్యం కల్పించాలి

బోడుప్పల్,సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) : ఈ రోజు బొడుప్పల్ లో ఉన్న యుక్త హాస్పిటల్స్ నందు సిపిఆర్ యం ఎస్(కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడి కేర్ స్కీం) మెడికల్ కార్డ్ ద్వారా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సౌకర్యం కల్పించాలని యుక్త హాస్పిటల్ సీఈఓ శ్రీవల్లి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఆళ వందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ బొడుప్పల్,మేడిపల్లి, ఫిర్జాది గూడ చంగిచర్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలనీలలో దాదాపు 500 మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వారి పదవి విరమణ పొంది పై ప్రాంతాల్లో వారి కుటుంబ సభ్యులతో జీవిసున్నారు. సింగరేణి యాజమాన్యం అందించిన సీపీఆర్ ఎం.ఎస్ మెడికల్ కార్డ్ ఉపయోగించుకోవాలంటే దగ్గర లో ఎంప్యానల్ హాస్పిటల్స్ లేవు. కావున యుక్త హాస్పిటల్ నందు సిపిఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డ్ ద్వారా వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యంను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్, సీపీఐ మండల కార్యదర్శి కిషన్ రచ్చ, అసోసియేషన్ నాయకులు బి.బీరయ్య , గీస కనకయ్య, రామ రాజు, సూర్యనారాయణ, చక్రపాణి, లక్ష్మయ్య, ప్రభాకర్, నరేందర్ రెడ్డి, నర్సింగ్ రావు తదితరులుపాల్గొన్నారు.




# జనగణనలో కులగణన డిమాండ్ సామాజిక న్యాయం సమర్ధమంతా అమలు కోసమే

## ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ సమాజంలో గత కొన్ని దశాబ్దాలుగా జనగణన లెక్కింపులో కులాలను లెక్కించడంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. దానికి గల కారణం కులాలను లెక్కిస్తే సామాజిక న్యాయం అనే భావనను సమర్థవంతంగా అమలు చేయవచ్చునని మెజారిటీ ప్రజల అభిప్రాయం. ఈ అభిప్రాయానీ కి అనుకూలతలు ఉన్నాయి ప్రతికూలతలు ఉన్నాయి అనుకూల అభిప్రాయానికి సమర్థనగా ఉస్మానియా యూనివర్సిటీ వామపక్ష, దళిత, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో " ఏ టాక్ ఆన్ వై డు వీ నీడ్ ఏ కాస్ట్ సెన్సెస్ " అనే అంశం పైన సెమినార్ ను పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ విచ్చేసి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికపరంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసమే జనగణనలో కుల గణన డిమాండ్ అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే కుల గణన చేసి దశాబ్దాలుగా వెనక బడవేయబడుతున్న కులాల అభ్యున్నతి కులగనన ఒక సాధనగా ఉంటుందని ఆయన అన్నారు. కులగనన సామాజిక అవసరం అని, దాని ద్వారా మాత్రమే భారత దేశంలో సంపూర్ణ సామాజిక న్యాయం జరుగుతుంది అని, ఎవరైతే ఈ డిమాండ్ ను వ్యతిరేకిస్తున్నరో వారు కేవలం భారతదేశం పైన సామాజిక, రాజకీయ , ఆర్థిక, సాంస్కృతిక, విద్యా, ఉద్యోగాలపై పెత్తనం కొనసాగించేవాళ్లే కులగనన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో అమలు కాకుండా వారు కుట్రలు పన్నుతున్నారని ఆయన అన్నారు. కులాల గణన కేవలం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ లకే పరిమితం కాకుండా అగ్రకులాల ను కూడా లెక్కించాలని ఆయన అన్నారు అప్పుడే రాజ్యాంగం అందించిన ఫలాలు ఎవరు అనుభవిస్తున్నారు తెలుస్తుందని అన్నారు. సామాజిక న్యాయం కోసం కొట్లాడుతున్న పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు, జర్నలిస్టులు సామాజిక కార్యకర్తలు ఈ కులగనున డిమాండ్ ను విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జనగణలో కులాల గణన జరిగే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో. చంద్రు నాయక్, ప్రో. చలమల్ల వెంకటేశ్వర్లు, ప్రో. ప్రభంజన్ యాదవ్, ప్రో పరందాములు, ప్రో కిరణ్ గౌడ్, ఓయు విద్యార్థి సంఘాల నేతలు పాల్గొని మాట్లాడారు.

## హయత్ నగర్ నుంచి తొర్రురు పోయే రహదారిపై ఏర్పడిన పెద్ద గుంత



ఎల్బీనగర్ (వాయిస్ టుడే) హయత్ నగర్ నుంచి తొర్రురు పోయే రహదారిపై ఆర్ధరాత్రి పెద్ద గుంత ఏర్పడిన విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆర్ధరాత్రి సంబంధించిన వాటర్ వర్క్స్ అధికారులకు సంఘటన స్థలానికి చేరుకొని భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దానిలో భాగంగా ఈ రోజు అట్టి ప్రదేశంలో సుధీర్ రెడ్డి గారు అధికారులచే పరిశీలించారు. కృంగిన రోడ్డు క్రింద కొన్ని వాటర్ పైప్ లైన్స్ ద్వంసం కావడం జరిగింది. వెంటనే పైప్ లైన్ మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కృంగిన రోడ్డు ప్రదేశంలో ఒక ఛాంబర్ నిర్మించాలని ఆదేశించారు. పనులు వెంటనే ప్రారంభించి రాకపోకలు సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ వాటర్ వర్క్స్ 10 బి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లష్కర్‌లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగురవేస్తాం

### నోముల ప్రకాష్ రావు

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న ఎన్నికల్లో లష్కర్ లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగురుతుందని పార్టీ సీనియర్ నాయకులు నోముల ప్రకాష్ రావు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థానిక సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తార్నాక డివిజన్ పరిధిలోని మానికేశ్వరీ నగర్, రవీంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల ప్రకాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక పాలనకు అంతం పడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. తెలంగాణ అమరుల ఆకాంక్ష నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. మోసపూరిత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీనివాస్, సురేష్ లాల్ , జగ్గు, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితం

### నిరుద్యోగులకు మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 25 గంటలు నిరసన దీక్ష

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) గత తొమ్మిదేళ్లుగా ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మభ్యపెడుతున్న సీఎం కేసీఆర్ ఈ సారి ఫామ్ హౌజ్ కే పరిమితం అవుతాడని బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, పేర్కొన్నారు. సికింద్రాబాద్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గద్దెనెక్కినప్పటి నుంచి ఏ ఒక్క సంక్షేమ పథకం అమలుకు నోచుకోలేదన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కుటుంబ పాలనకే పరిమితమైందన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర విమోచనదినోత్సవం జరపాలంటూ పదే పదే చెప్పిన కేసీఆర్ గత తొమ్మిదేళ్లుగా ఏనాడు విమోచన దినోత్సవాన్ని జరుపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశాదని, వారికి ఇస్తానన్న రూ.3116ల నిరుద్యోగ బృతి కాగితాలకే పరిమితం చేశాదన్నారు. ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వం ప్రతి నిద్యోగినిక రూ.1.68లక్షలు బకాయి పడ్డాడని, ఆ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటిల రాజకీయాలను నిరసిస్తూ నిరుద్యోగులకు మద్దత్తుగా నిరుద్యోగ నిరసన దీక్షను చేపట్టినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపట్టే ఈ 25 గంటల నిరసన దీక్ష ఇందిరా పార్కు వద్ద లక్ష మందితో సాగుతుందన్నారు. ఈ దీక్షను విజయవం చేసేందుకు బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా బుధవారం సికింద్రాబాద్ నుంచి ఇందిరాపార్క్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండ కార్తీక రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఆధం విజయ్ కుమార్, రవిప్రసాద్, హరి, మల్లికంటి వీరన్న, పోచయ్య యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో తీవ్ర అన్యాయం

### హిమాయత్ నగర్ ఫారిద్ బస్తీలో స్థానిక మహిళలు

హిమాయత్ నగర్:– సెప్టెంబర్ 12 (వాయిస్ టూడే) రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు మహిళలు హైదరాబాద్‌లో ఆందోళనకు దిగారు. ఖైరతాబాద్ నియోజకవర్గం హిమాయత్ నగర్ ఫారిద్ బస్తీలో స్థానిక మహిళలకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫారిద్ బస్తీలో ఉంటున్న తాము 2016 నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం అప్లై చేస్తూ ఉన్నామని... అధికారుల చుట్టూ , స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన తమను పట్టించుకువడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నవారికే ఇండ్లను కేటాయించారని ఆరోపించారు. పేదలమైన తమను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కావాలంటే ప్రభుత్వం సర్వే చేయించి నిజమైన పేదలకు ఇండ్లను అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం బిజేపి ద్రోహానికి నిదర్శనం

### CWC సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ కాంగ్రెస్ తీర్మానం చేయాలి.

### MRPS రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ




బోడుప్పల్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని 29 ఏళ్లుగా మాటలు చెబుతూ ఆచరణలో మోసం చేసిన బిజెపి మాదిగలకు చిరకాల ద్రోహిగా మిగిలిపోతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఈనెల 18 జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ సర్కిల్‌లో నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. 4వ రోజు దీక్షను ప్రారంభించిన గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ మాటలు కోటలు దాటుతాయి, ఆచరణ మాత్రం అడుగు కూడా ముందుకు పడదు అని అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటికి నెరవేర్చకపోవడం మాదిగలకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు. బిజెపి చరిత్రలో ఏదైనా ఒక అంశానికి 30 ఏళ్లుగా మద్దతుగా ఉన్నదంటే అది కేవలం వర్గీకరణకు మాత్రమే అని అన్నారు. 30 ఏళ్లు మద్దతు పలికి చేతుల్లోకి అధికారంలోకి రాగానే వర్గీకరణ గురించి పట్టించుకోకపోవడం బిజెపి అవలంబించే నీచ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. పార్లమెంట్లో సంపూర్ణ మెజార్టీ కలిగి ఉండి త్రిబుల్ తలాక్ ,370 ఆర్టికల్ రద్దు, ఈబిసి రిజర్వేషన్ బిల్లు, ఢిల్లీ పరిపాలన బిల్లు వంటి ఎన్నో అంశాల మీద పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించుకున్న బిజెపి ఎస్సీ వర్గీకరణ మాత్రం విస్మరించి మాదిగల బతుకుల్లోకి చీకటిని నింపిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇవ్వని ఎన్నో సమస్యలను పార్లమెంట్ ద్వారా పరిష్కరిస్తున్న బిజెపి 30 ఏళ్లుగా ప్రతి ఎన్నికల్లో మేనిఫెస్టోలో చేర్చిన వర్గీకరణ సమస్య పరిష్కారం కోసం ఎందుకు ముందుకు రావడం లేదో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశంలో ఉన్న కోట్లాదిమంది మాదిగ ప్రజలు బిజెపి శాశ్వతంగా దూరమవుతారన్నారు. తెలంగాణలో ఉన్న నాలుగు ఎంపీ పదవులు కూడా కోల్పోతారని అన్నారు. వర్గీకరణ సాధన కోసం ఉద్యమం ఆగదని అన్నారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకొచ్చి ఇచ్చిన మాటను బిజెపి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ యడవెల్లి యాదయ్య మాదిగ , సీనియర్ నాయకులు తోకట నరేష్ మాదిగ , జిల్లా ఉపాధ్యక్షులు బండారి సాయి , బంగిరిగాళ్ల నవీన్ , ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు త్రినేత్ర , రోహిత్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రహదారుల ఏర్పాటు త్వరితంగా పూర్తి చేయండి

**వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి**

**గవిచర్ల ఎక్స్ రోడ్ నుండి కరీమాబాద్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు జరుగుతున్న పనుల పురోగతి పరిశీలన...**

(గ్రేటర్ వరంగల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) స్మార్ట్ రహదారుల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి నగరంలోని గవిచర్ల క్రాస్ రోడ్ నుండి కరీమాబాద్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు మూడు కిలోమీటర్ల మేర కొనసాగుతున్న స్మార్ట్ రోడ్ పనులను మేయర్ గుండు సుధారాణి 42, 41వ డివిజన్ల పరిధి లోని రంగశాయిపేట ఆర్య హాస్పిటల్ జంక్షన్ వద్ద, ఉర్సు రోడ్డు వద్ద అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించారు. రహదారికి మధ్యలో ఉన్న గ్యాప్ లను, అసంపూర్తిగా ఉన్న డ్రైన్ లను నిర్మించాలని, స్థానిక ప్రాంత ప్రజలంతా వారు పడుతున్న ఇబ్బందులపై ఫిర్యాదులు చేస్తున్నారని కార్పొరేటర్లు తెలియజేస్తున్నారని, ఇలాంటి ఫిర్యాదులు రాకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు జరగాలని అన్నారు. ఆయా పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం వరంగల్ చౌరస్తా వద్ద పూర్తయిన స్మార్ట్ రోడ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైన్స్, ఫుట్ పాత్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షా కాలం నేపథ్యంలో ఎలాంటి దుర్ఘటనలు కలుగకుండా గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా రహదారులను తక్షణమే పరిశీలించి అవసరమైన చోట మ్యాన్ హోల్స్ కు మూతలు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి, ఎస్.ఈ. ప్రవీణ్ చంద్ర, ఈ.ఈ శ్రీనివాస్, డి.ఈ.రవికిరణ్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి, స్థానికులు దామెరకొండ కరుణాకర్, ముత్తినేని రామమూర్తి, మండల పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీఎంలో ఎమ్మార్ై స్కానింగ్ సేవలు

వరంగల్: ఎంజీఎం ఆస్పత్రిలో ఏడాదిగా ఎదురుచూస్తున్న ఎమ్మార్ై స్కానింగ్ సేవలు ఈ నెలాఖరులోగా అందుబాటులోకి రానున్నాయి సుమారు రూపాయలు 10 కోట్ల వ్యయంతో నెదర్లాండ్ నుంచి స్కానింగ్ యంత్రాన్ని కొనుగోలు చేశారు ఎంజీఎం లోని రేడియాలజీ విభాగంలో మూడు నెలల క్రితం ఏర్పాటుకు ప్రత్యేక గది నిర్మించారు రెండు నెలలుగా యంత్రం బిగింపు పనులు కొనసాగుతున్నాయి ఎమ్మార్ై సేవలు అందుబాటులోకి వస్తే త్వరితగతిన వైద్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది

## వరంగల్లో సిద్ధంగా బొజ్జ గణపయ్యలు



వరంగల్: వినాయక చవితిని పురస్కరించుకొని వరంగల్ ఎంజీఎం నుండి భద్రకాళి ఆలయం కెఎంసి వరకు రోడ్డుకు ఇరువైపులా భారీగా గణనాథులు విగ్రహాలు కొలువు దీరాయి దీంతో పండుగకు వారం రోజుల ముందే కొనుగోలుదారీలు బుకింగ్ చేసుకుని విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు దీంతో ఇప్పుడే పండుగ వాతావరణం నెలకొంది కాగా 18న రాష్ట్రవ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి

## సోషల్ మీడియా పై పోలీసుల నిఘా

వరంగల్: గణేష్ నవరాత్రులు వచ్చే ఎన్నికల నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పోలీసులు సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ను పటిష్టం చేశారు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులే ప్రజల మధ్య చిచ్చు పెట్టి పెద్ద ప్రమాదంగా మారుతాయని పోస్టులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా యాక్షన్ టీం స్మాష్ పర్యవేక్షిస్తుందని పోలీసులు తెలిపారు ప్రజల ప్రశాంతతను భంగం కలిగించే పోస్టులను గుర్తించి వెంటనే వాటిని తొలగిస్తామన్నారు.

## రెండవ రోజుకు చేరిన అంగన్వాడి నిరవదిక సమ్మె

రాయికల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే): అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు చెప్పేసిన నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెల జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతమ్మ,పద్మ రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రాధ, రమ, రాజేశ్వరి ఉమాదేవి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు నారాయణ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో యువకుల చేరికలు

బీబీనగర్ (వాయిస్ టుడే సెప్టెంబర్ :12) బీబీనగర్ మండలం జియాపల్లి తండా నుండి ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి బిజెపి పార్టీలో చేరుటకు లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి లి నివాసానికి విచ్చేయగా వారికి గూడూరు నారాయణ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వారిని కోరారు. పార్టీలో చేరిన వారు దారవత్ చింటు నాయక్, దారావత్ ప్రేమ్ సాగర్ నాయక్, దారావత్ విజయ్నాయక్ ,దారవత్ రాజు నాయక్, బానోత్ మహేష్ నాయక్, దారవత్ శివకుమార్ నాయక్, దారవత్ ప్రకాష్ నాయక్ ,మూడావత్ లోకేష్, దారవత్ నర్సింహా నాయక్ తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా కిరణ్



కొత్తగూడెం/సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం సీనియర్ జర్నలిస్ట్ కరాటే సదానందం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం చుంచుపల్లి మండల పాత్రికేయుల ద్వారా తెలుసుకున్న బిజెపి నాయకులు, రంగా కిరణ్ ట్రస్ట్ అధినేత కెవి రంగా కిరణ్ మానవతా దృక్పథంతో సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. 5000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులతో పాటుగా, వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలను సదానందం కు అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని హనుమాన్ బస్తి ప్రాంతానికి చెందిన కరాటే సదానందం అనారోగ్యం వల్ల ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకీ క్షీణించడంతో వైద్యం చేపించుకోలేని విషయాన్ని విలేకరుల ద్వారా తెలుసుకున్న రంగా కిరణ్ చేయూత అందించారు. రాబోయే రోజుల్లో కూడా తన వంతుగా అండగా ఉంటానన్నారు.

# పెండింగ్ కేసులపై, ఫంక్షనల్ వర్టికల్ పై సమీక్ష సమావేశం

హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్. మేడమ్, హుస్నాబాద్ డివిజన్, పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకొని, (యస్ఓపి) ప్రకారం సిడి ఫైళ్ళల్లో ఇన్వెస్టిగేషన్ ఏ విధంగా ఉందో పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి అధికారులు సిబ్బంది మరింత పోటీపడి విధులు నిర్వహించాలి. కేసులు సత్వరమే పరిష్కరించాలి, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి, కేసులలో 60 రోజులలో చార్జిషీట్ వేయాలి, సీసీ కెమెరాల రిపేర్, ఇన్స్టాలేషన్, ఏసీ ఇన్స్టాలేషన్, రిపేర్, సెక్యూరిటీ అల్లారం, గురించి 45 రోజులపాటు శిక్షణ పొందిన 36 మంది యువకుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

పెండింగ్ ఉన్న సీసీ నెంబర్లు త్వరగా తీసుకోవాలి, రాబోవు ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు చేయాలి, నాన్ బేలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ చేయాలి. కోర్టులో పెండింగ్ గ్రేవ్ ట్రయల్ కేసులు డిస్పోజల్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి. పారదర్శకంగా కేసుల పరిశోధన ఉండాలి. 2021, 2022 సంవత్సరం లో అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలి. ప్రతి సీడీ ఫైల్ లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు, సంబంధిత ఏసీపీ, సిఐలు, పోలీస్ స్టేషన్లో నమోదవుతున్న కేసుల సీడీ ఫైల్స్ ను ఎప్పుడు కప్పుడు పరిశీలించి క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ గురించి ఎస్ఐలకు గైడ్ చేయాలని సూచించారు. ప్రతి నెల 15 నుండి 20 తారీకు లోపు ఇన్వెస్టిగేషన్ చేసిన కేసులలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. సీసీ నెంబర్లు పెండింగ్ ఉన్న కేసులలో సీసీ నెంబర్లు కోర్టు అధికారులతో మానిటర్ చేసి వెంటనే తీసుకోవాలని సూచించారు. పెండింగ్ నాన్ బేలబుల్ వారెంట్స్ పై రివ్యూ నిర్వహించి వారి యొక్క అడ్రస్ కనుక్కొని ఎగ్జిక్యూటివ్ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దొంగతనాల కేసులను అన్ని కోణాలలో పరిశోధన చేసి త్వరగా చేదించాలని సూచించారు. టార్గెట్ పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలన్నారు. అరెస్టు పెండింగ్ ఉన్న గ్రేవ్ కేసుల్లో వెంటనే నిందితులను అరెస్టు చేయాలని సూచించారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు చేతన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీఎస్టీ కేసులు, దొంగతనాల కేసులను త్వరగా ఛేదించాలి, 5%ం% ఇంప్లిమెంటేషన్ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండే విధంగా అందరూ కృషి చేయాలి, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి మరియు పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలలని సూచించారు. సిసిటియన్ యస్ ప్రాజెక్టు ద్వారా ప్రతి దరఖాస్తులను మరియు యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్ లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. ప్రతిరోజు ఏసీపీ సీఐలు మానిటర్ చేయాలని సూచించారు. పడిపోయిన దొంగలించబడిన సెల్ఫోన్లు %జజు×=% సాఫ్టేర్ ద్వారా కనిపెట్టి త్వరగా రికవరీ చేసి బాధ్యతలకు అప్పగించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.

సీసీ కెమెరాలను ప్రతిరోజూ మానిటర్ చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి, గంజాయి, డ్రగ్స్ సమూలంగా నిర్మూలించడానికి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాసరావు, అడిషనల్ డీసీపీ ఎల్ %ండ% ఓ యస్.మల్లారెడ్డి, హుస్నాబాద్ ఏసిపి సతీష్, సిసిఆర్బి ఎసిపి చంద్రశేఖర్, ఎస్బి ఏసిపి రవీందర్ రాజు, హుస్నాబాద్ సీఐ కిరణ్, చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి, సిసిఆర్బి సీఐ గురుస్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు మహేష్, వివేక్, తిరుపతి, భాస్కర్ రెడ్డి, నాగరాజు, షేక్ యూసుఫ్ అహ్మద్ అలీ, శ్రీకాంత్, సంబంధిత స్టేషన్ రైటర్లు, సీసీఆర్బి, ఐటీకోర్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## ఓయూలో స్కూల్ అఫ్ ఎడ్యుకేషన్ ఆవరణలో తరగతి గదులు ప్రారంభోత్సవం

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా మరో తరగతి గదుల సముదాయం అందుబాటులోకి వచ్చింది. డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆవరణలో 7.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తరగతి గదులు, సమావేశ గదులు సముదాయాన్ని రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణతో కలిసి... ఓయూ ఉపకులపతి ఆచార్య దండబోయిన రవిందర్ యాదవ్ ప్రారంభించారు. విద్యాబోధనలో కొత్త ఒరవడులు, నూతన బోధనా పద్దతులు, ఉపాధ్యాయశిక్షణ, పరిశోధన అత్యంత ముఖ్యమైనవని, ఇందుకోసం మౌళికవసతుల అవసరాన్ని నొక్కి చెప్పారు. పండిట్ మదన్ మోహన్ మాలవ్య జాతీయ మిషన్ లో భాగంగా 2015 %--% 1920 ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ తరగతు గదుల నిర్మాణానికి నిధులు వెచ్చించిందని గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కేంద్రం 60శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు అందించారని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆచార్య రవిందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. మరో 144 కోట్ల రూపాయల వ్యయంతో మౌళికవసతుల అభివృద్ధి కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. త్వరలోనే విద్యార్థుల వసతి గృహాలతో పాటు శతాబ్ది పైలాన్, పరిపాలనా భవనాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

నూతన భవనసముదాయం అందుబాటులోకి రావటం ఆనందంగా ఉందని... ఉపాధ్యాయ శిక్షణలో మరిన్ని మెరుగైన ఫలితాల దిశగా ఓయూ పనిచేస్తుందని డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, సీనియర్ ఆచార్యులు టి. మృణాళిని అన్నారు. ప్రాథమిక, మాధ్యమిక బోధన పద్దతులను మరింత ఆధునీకరించాలని... ఇందుకు అవసరమైన బోధనా పద్దతులు, విద్యావిధానంపై విస్తృత పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవింద్ర నాథ్ కె. మూర్తి, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరయ్యారు.



## అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి: కాంపల్లి శ్రీనివాస్

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు. మంగళవారం అడ్డగుట్టలోని శ్రామిక భవన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశానికి కాంపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను వెంటనే అర్హులైన పేదలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూంల విషయంలో కొందరికి మాత్రమే న్యాయం జరిగిందని, పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. దరఖాస్తు చేసుకున్న పేదలకు రేపు మాపూ అంటూ కాలయాపన చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే పద్మారావు, అధికారులు ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ లతోపాటు బీసీ బందు, దళిత బంధు, నియోజకవర్గంలో ఎంతమందికి మంజూరు చేశారు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించకుండా టిఆర్ఎస్ కార్యకర్తలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమరెల్లి బాబు, పాకాల యాదగిరి, షేక్ లతీఫ్, రషీద్, శంకరయ్య, కాశీం, సంజు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ గర్భవతిని హాస్పిటల్‌కు చేర్చి మానవత్వం చూపిన కేయుసి పోలీసులు!

**ఖాకీ చొక్కా చాటున కాఠిన్యం కాదు..**
**కారుణ్యం.. అని నిరూపించిన పోలీస్ సోదరులు..**

వరంగల్ క్రైం బ్యూరో, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీకి చెందిన గర్భవతి పురిటి నొప్పులతో అర్ధరాత్రి సుమారు 2:30 సమయంలో తన భర్తతో కల్సి హాస్పిటల్ వెళ్ళేందుకు వాహనం కోసం ఎదురుచూస్తూ.. రోడ్డుపై ఉన్నారు. అప్పుడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కేయుసి పెట్రోలింగ్ కానిస్టేబుళ్ళు షబ్బీర్, యుగేందర్, వాసులు రోడ్డుపై వాహనం కోసం ఎదురుచూస్తున్న గర్భవతినీ గమనించి తక్షణమే స్పందించి%ౌా% ఆమెతో పాటు ఆమె భర్తను పెట్రోలింగ్ కారులో సదరు గర్భవతి మహిళను సమయానికి హాస్పిటల్ కు చేర్చిన సంఘటనతో ఖాకీ చొక్క చాటున కరుకు గుండె కాదని, కారుణ్యం దాగి వుందని వరంగల్ పోలీసులు మరోమారు రుజువు చేశారు. సమయానికి గర్భవతిని హాస్పిటల్ కు చేర్చిన కేయుసి పెట్రోలింగ్ పోలీసులకు సదరు మహిళ కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు గర్భవతిని హాస్పిటల్ లో చేర్పించడంలో చొరవ చూపిన కేయుసి పెట్రో కార్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు.



## నిలిచిపోయిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు

పరకాల (వాయిస్ టుడే): పరకాల నియోజకవర్గంలో పరకాల రెవెన్యూ శాఖకు సంబంధించినటువంటి స్థలంలో అనుమతి లేకుండా పురపాలక అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి తమ స్థలంలో పురపాలిక శాఖ వారు కాంప్లెక్స్ కట్టడం ఏమిటని కొందరు అధికారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులకు అనుమతి ఇవ్వాలని కొందరు అధికారులు కలెక్టర్ ను కోరినట్లు ప్రచారం జరుగుతుంది.



## అకాల వర్షాలు, వడగళ్ల వాన మూలంగా వరి పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట/అర్వపల్లి : సెప్టెంబర్ 12(వాయిస్ టుడే ప్రతినిధి.). వేసవిలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లవాన మూలంగా వరి పంట పూర్తిగా కోల్పోయిన అర్వపల్లి మండల రైథాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ అరపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట- జనగాం జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన రావడం మూలంగా అర్వపల్లి మండల పరిధిలోని అనేక గ్రామాలలో వేలాది ఎకరాల వరి పంట పూర్తిగా దెబ్బ తిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు వడగళ్ల వానలు కురిసి ఐదు నెలలు అయినప్పటికీ నేటికీ ప్రభుత్వం, అధికారులు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం రైతాంగానికి ఇవ్వలేదన్నారు. అనేకసార్లు జిల్లా కలెక్టర్ ఆర్డీవో తహసిల్దార్ లకు విన్నవించిన నేటికీ పట్టించుకున్న నాథుడి కరువైయాడని అన్నారు. రైతాంగానికి నష్టపరిహారం చెల్లించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వరి పంటను నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 20000 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తు పై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి వజ్జా శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు వజ్జా వినయ్ యాదవ్, శిగ వెంకన్న,బాలయ్య, కొమ్మ విజయ్, శిగ శీను, శిగ రవి, కృష్ణయ్య, సుధాకర్, భద్రయ్య తో పాటు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

### బీసీ సంక్షేమ సంఘం నేత ధనుంజయ నాయుడు డిమాండ్

కోదాడ /నడిగూడెం :సెప్టెంబర్ 12(వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి) ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం నాడు నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జరిగిన బీసీ సంక్షేమ సంఘం శాఖ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... జనాభాలో 56% గా ఉన్న బీసీల కొరకు బిల్లు ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని, ఇంకా ఎన్నాళ్ళు బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తారని, దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ విషయం పట్ల ఆలోచన చేయాలని, ఎస్సీలకు మరియు ఎస్టీలకు రాజకీయ రిజర్వేషన్ ఉన్నప్పుడు బీసీలకు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.

దేశ వ్యాపితంగా ఉన్న బీసీ ప్రజా ప్రతినిధులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీసీలను విస్మరిస్తే పాలకవర్గాలు తగుమూల్యం చెల్లించుకునే రోజు దగ్గరలోనే ఉన్నదని, బీసీలు ఐక్యం కావాలి అనే వారు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం కాకుండా కార్యాచరణకు సిద్ధం కావాలని రానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు యావత్తు బీసీ కులాల వారు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు నిగిడాల వీరయ్య, బీసీ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు మండవ నాగమణి బీసీ సంక్షేమ సంఘం నడిగూడెం మండల అధ్యక్షుడు యలగొండ నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీ నాయకులు సతీష్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీలో కరీంనగర్ జిల్లా నాయకులకు చోటు

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గజ్జెల శ్రీకాంత్ ఎన్నిక

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా కాంపెల్లి అరవింద్,తిప్పారపు శ్రీజ ఎన్నిక



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 12( వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు సంగారెడ్డి జిల్లాలో 8 నుండి 10 వరకు విజయవంతంగా ముగిశాయి.మూడు రోజుల పాటు జరిగిన ప్లీనరీ సమావేశాలలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులుగా జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ ఎన్నికయ్యారు. శాతవాహన యూనివర్సిటీ నుండి తిప్పరాపు శ్రీజ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికయ్యారు.రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యలను పరిష్కరించుకునే విధంగా పోరాడుదాం అని ,దేశవ్యాప్తంగా రోజు రోజుకు మతోన్మాదం పెరుగుతుంది.మతోన్మాదం కి వ్యతిరేకంగా పోరాడుతామని వారు తెలియచేశారు. అదే విధంగా శాతవాహన యూనివర్సిటీనీ అభివృద్ధి చేయాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల కొరకు పోరాడుదాం అని వారు తెలియచేశారు వారి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# టి.ఎస్. మోడల్ పాఠశాల & కళాశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు



చిగురుమామిడి (వాయిస్ టుడే): టి. ఎస్. మోడల్ పాఠశాల & కళాశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను మినీ ఇంపాక్ట్ పేరుతో మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్స్ కుతాడి తిరుపతి, సయ్యం సాయిబాబు, మదన్ మోహన్ చారీ, పొన్నాల రాజమణి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు తీసుకున్నారు. శిక్షణా కార్యక్రమం అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇప్పటినుండే జీవితం యొక్క విలువ ఏంటో పిల్లలకు అర్థం అయ్యేలా వివరించారు . విద్య అనేది ఫైనల్ ఎగ్జామ్స్ లో మార్కులు తెచ్చుకోవడం కాదు అని నిజమైన జ్ఞానాన్ని పరిపూర్ణంగా నేర్చుకున్నప్పుడే ఆనందంగా జీవించచ్చు అన్నారు . ఇంపాక్ట్ ట్రైనర్ కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు సమయం యొక్క విలువను వివరిస్తూ ఒక గొప్ప జీవితాన్ని తామే స్వయంగా నిర్మించుకోవచ్చు అని దానికి అనుకూలంగా తమకు ఉన్న సమయాన్ని ఏ విదంగా వినియోగించుకోవాలో వివరించారు. ప్రతీ ఒక్క వ్యక్తికి తనకంటూ ఒక స్పెషల్ యూనిటీ ఉంటుందని విద్యార్థులు తమ లోని టాలెంట్ ని గుర్తించి ఆ టాలెంట్ ని సరియైన విదంగా ఇంప్రూవ్ చేసుకుంటే విజయం మీదే అవుతుంది అన్నారు, విద్యార్థులు ఎప్పుడూ తమను పక్కవారితో పోల్చి చూసుకోకుండా తమ విద్యా నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. సయ్యం సాయిబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులను సరిగ్గా అర్థం చేసుకొని వారిని మోసం చేయకుండా చదివితే విజయలెన్నో సాధించచ్చు అన్నారు తల్లిదండ్రుల స్వచ్ఛమైన ప్రేమను అర్థం చేసుకుంటే జీవితం లో ఉన్నతమైన స్థితి లో ఉంటారని తల్లిదండ్రుల ప్రేమను అర్థం చేసుకోకపోతే అనవసరమైన అలవాట్లకు బానిస అవుతారన్నారు. మదన్ మోహన్ చారీ మాట్లాడుతూ సోషల్ మీడియా వంటి వాటికి అడిక్ట్ అవ్వడం వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు తెలియచేసారు రాజమణి మాట్లాడుతూ భారత దేశానికి యువతరం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం T. S. మోడల్ పాఠశాల & కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మినీ ఇంపాక్ట్ ప్రోగ్రాం నిర్వహించిన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మేమేంటోలు అందచేశారు అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంపాక్ట్ టీం తమ విద్యార్థులను ఎన్నో కొత్త కొనాలతో ఉజ్వల భవిష్యత్తు కొరకు అడుగులు వేసే విదంగా ఆలోచించేలా చేసారని ఇంపాక్ట్ టీం భవిష్యత్తులో మళ్ళీ మళ్ళీ మా విద్యార్థులకు ఇట్లాంటి ప్రోగ్రాం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.



## బొంపల్లి సురేంద్రరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు

ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే. ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్.పార్టీ నాయకుల సమావేశం.ఈ నెల 15 వ తేదీన శుక్రవారం రోజున రాజన్నసిరిసిల్లజిల్లాలోముఖ్యమంత్రి కెసిఆర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా మెడికల్ కాలేజ్ ప్రారంభం చేసుకుంటున్న శుభ సందర్భంగా.ముఖ్యమంత్రి కెసిఆర్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కృతజ్ఞతగా ర్యాలీ,సభ ను విజయవంతం చేసేందుకు గాను ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎంపీపీ జనగామ శరత్ రావు . నివాసం లో ఏర్పాటుచేసిన నాయకుల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్ల్ వివిధ గ్రామాల ఎంపీటీసీ లువివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులుమండల యూవత నాయకులు విద్యార్ధి విభాగం నాయకులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మంది ఉపాధ్యాయులను మంగళవారం పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్ రెడ్డి, సర్పంచ్ తునికి వేణు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, అట్టి ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరు గౌరవించాలని, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవార్డులు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ పురం రాజమౌళి, మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్య, ఎంపీఓ ప్రవీణ్ కుమార్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస చారి, గిరిధర్, పిఆర్టియు బాధ్యులు మధుసూదన్ రెడ్డి, బాపు రెడ్డి, శ్రీనాథ్, ఊర్మిళ మండల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.12(వాయిస్ టుడే) మండల కేంద్రమైన ముధోల్లో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలతో పాటు నట్టల నివారణ మందు బిల్లలు ఇచ్చారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి ఎన్.రాజేష్ మాట్లాడుతూ పశువులకు వర్షాకాలంలోనే వివిధ రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని వెల్లడించారు. రైతులు పశువుల పాకను శుభ్రంగా ఉంచాలని సూచించారు. వివిధ రకాల వ్యాధులను పశువులకు ప్రబలకుండా విధిగా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవోజీ భూమేష్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలలో మండల విద్యార్థుల ప్రతిభ



కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) హైదరాబాద్ లో సెప్టెంబర్ 10న షాటో ఖాన్ కరాటే అకాడమీ నిర్వ హించినా 33 వా జాతీయ స్థాయీ ఓపెన్ కరాటే పోటీలో 14 ఏళ్లలోపు కరాటే "కటా" విభాగంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వైష్ణవి ప్రథమబహుమతి ,భవ్య శ్రీ రెండవ బహుమతి కల్యాణి, మూడవ బహుమతి, శ్రావణి నాల్గవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం యాదగిరి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి .ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గడప గడపకు చేరే విధంగా ప్రచారం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసింది. అలాగే పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలతో పాటుగా నిత్యవసర సరుకుల ధరలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంటికొక ఉద్యోగం అని డబల్ బెడ్ రూమ్ అని అలాగే రైతు రుణమాఫీ తో పాటుగా ల్యాండ్- సాండ్ లిక్కర్ మాఫియాగా రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుంది. రాష్ట్ర ప్రజలను పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వడ్లకు 2500 రూపాయల మద్దతు ధర ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షలు సిలిండర్ కు -500 సంవత్సరానికి 2లక్షల ఉద్యోగాలు మిగిలిన నిరుద్యోగులకు 4000 రూపాయలు జీవన భృతి కల్పించడం జరుగుతుంది. పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఆసరా పింఛన్ - 4000 వాటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ పక్షాన హామీలను నెరవేర్చడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జల రాజు పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేనీ రాజు బదనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాయం రంజిత్ కుమార్ అవునూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నవీన్ రామలక్ష్మణ పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంత రాజు చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పు రమేష్ మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షుడు కుడుదుల కొండయ్య మోహిని కుంట గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం రాజనర్సు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తలారి నర్సింలు ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంజాన్ నరేష్ ఎంపీటీసీ దుబ్బాక స్వేచ్ఛ రాజ్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎదునూరి భానుచందర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి భాను కుమార్, సీనియర్ నాయకులు వుచిడి బాల్రెడ్డి ఆరుట్ల మహేశ్ గూడ సిద్ధారెడ్డి వంగ మోహన్ రెడ్డి తాడేపూ కొమరయ్య ఎద్దండి మహేందర్ రెడ్డి సత్తి మధు గుంటి బాలనర్సు గుంటీ మహేశ్ బోయిని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో బిచ్కుంద బంద్...




కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని హిందూ వాహిని ఆధ్వర్యంలో బిచ్కుంద బంద్ ని విజయవంతం గా పూర్తి చేశారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చిన ఉదయనిది స్టాలిన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు బందులో స్వచ్ఛందంగా పాల్గొని ప్రతి ఒక్క హిందూ బంధువులకు ధన్యవాదాలు తెలియజేశారు బిచ్కుంద కొత్త బస్టాండ్ వద్ద ఉదయనిది స్టాలిన్ దిష్టిబొమ్మ తగుల పెట్టారు. హిందు వాహిని సంయోజక్ సాయి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధి స్థానంలో ఉండి సనాతన ధర్మం పైన మూరపు మాటలు మాట్లాడిన ఉదయినిది స్టాలిన్ క్షమాపణలు చెప్పి తీరాల్సిందే అన్నారు అన్య మతాలను కించపరచమని ఏ రాజ్యాంగంలో రాసుందో చెప్పాలన్నారు సనాతన ధర్మమంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలి అన్నారు సనాతన ధర్మం అంటేనే సర్వేజనా సుఖినోభవంతు మరి ఏ గ్రంథంలో అయినా నా మతాన్ని నా దేవుని పూజిస్తేనే బాగుంటావని వేరే దేవుళ్ళు పూజించ కూడదు అని ఉండదన్నారు. సనాతన ధర్మంలో అన్ని దేవుళ్ళు సమానమని ఆయన అన్నారు అదే సనాతన ధర్మం పాటిస్తున్న హిందువుల ఓట్లతో గెలిచిన నువ్వు హిందువులు దైవంగా భావించే హిందూ ధర్మాన్ని కించపరచడం సరికాదన్నారు హిందూ బంధువులంతా ఏ పార్టీలో ఉన్నా మనమంతా హిందువులమనే విషయం గుర్తు ఎరగాలన్నారు. సన్ డిష్ టీవీ నిషేధించాలని ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే హిందువులంతా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, బసవరాజ్ గజానంద్ రెడ్డి, సాయిని బసరాజు, జాదవ్ సుచిత్ కుమార్, జాదవ్ సంజయ్, పత్తి రమేష్, శ్రీకాంత్, తదితరులు హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.



## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 12( వాయిస్ టుడే) రానున్న వినాయక చవితి, మిలాన్ దుబీ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎస్సై సాయికుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని జంగంపల్లిలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని, విగ్రహాల వద్ద పోలీస్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే గ్రామంలో దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు యాదవ్, డిసిసిబి డైరెక్టర్ సిద్ధి రాములు, ఎంపీటీసీ యశోద కృష్ణయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## డిప్యూటేషన్ పై పంపిన పశువైద్యాధికారిని యధావిధిగా కొనసాగించాలి

### బివై ఎస్ ఆర్ సి పి బోర్గి సంజు...

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన (వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ) జుక్కల్ ఇన్చార్జి బోర్గి సంజు మాట్లాడుతూ... పశు వైద్యులు డాక్టర్ బండి వార్ విజయ్, గారిపై ఆకస్మికంగా ఎటువంటి కారణం లేకుండా బీర్కూర్ మండలం రైతు నగర్ గ్రామానికి డిప్యూటేషన్ పై పంపించడం జరగింది. సమాజ సేవకుడు డాక్టర్ బండి వార్ విజయ్ ను డిప్యూటేషన్ రద్దుచేసి యధావిధిగా మెనూర్ గ్రామంలో నే కొనసాగించాలని వై యస్ ఆర్ తెలంగాణ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల సందర్భంగా డిప్యూటేషన్ చేయాలంటే ఒక పోలీస్ అధికారులను, ఎమ్మార్వో సిబ్బందిను, డిప్యూటీషన్ చేయాలి కానీ పశువైద్యులను డిప్యూటేషన్ పంపించడం సరికాదు. కావున పై అధికారులు డిప్యూటేషన్ స్పందించి, వెంటనే రద్దు చేసి, పోస్టింగ్ ను యాదవిదిగా కొనసాగించాల అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా వై. యస్. ఆర్. తెలంగాణ పార్టీ ప్రధాన కార్యదర్శి రైస్ ఖాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గం ఇంఛార్జ్ సౌదగర్ గంగారం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండల కేంద్రములో జుక్కల్ నియోజకవర్గం ఇంఛార్జ్ సౌదగర్ గంగారం గారి నివాసం నందు 17వ తేదీ సెప్టెంబర్ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే విజయభేరీ కార్యక్రమం గురించి డిసిసి అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ గారు మరియు జుక్కల్ నియోజకవర్గం ఇంఛార్జ్ సౌదగర్ గంగారం గారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ విఠల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ్ నాథ్ పటేల్, మరియు బాలరాం రెడ్డి, పిట్లం మండల అధ్యక్షులు జంబ్బిగా హన్మండ్లు, నిజాంసాగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పెద్ద కొడప్ గల్ మండల అధ్యక్షులు మహిందర్ రెడ్డి, బిచ్కుంద మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్, జుక్కల్ మండల అధ్యక్షులు దాదా రావ్ పటేల్, మద్నూర్ మండల అధ్యక్షులు పట్నాలవర్ రమేష్, డోగ్లి మండల అధ్యక్షులు గంగారం పటేల్, జుక్కల్ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్, డిసిసి డెలిగేట్ మహిందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రణయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసరంగా రక్తదానం చేసిన రాజంపేట యువకులు



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తహీనతతో చికిత్స పొందుతున్న నాగమణి అనే పేషంట్ కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాసిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలానికి చెందిన యువకులు కమ్మరి శ్రీనివాస్ (51 వ సారి ), ధర్మపురి, వెంకట్ గార్ల సహకారంతో వారికి కావలసిన ఓ పాసిటివ్ రక్తం సకాలంలో అందచేసి ప్రాణాలను కాపాడడం జరిగింది. ఒక్క ఫోన్ చేయగానే స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చినందుకు రాజంపేట యువకులకి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ ప్రమోద్ పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మేనేని రోహిత్ రావు



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 12( వాయిస్ టుడే): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా టీపీసీసి అధిష్టానం పీసీసీ నూతన కమిటీలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో కరీంనగర్ నియోజకవర్గం లో మేనేని రోహిత్ రావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రశ్నినిస్తున్న గళాన్ని గుర్తించి టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు.తన నియామకం పట్ల మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతానికి చేస్తున్న తన కృషిని గుర్తించి, ఈ అత్యున్నత అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని. రాష్ట్రంలో కెసిఆర్, కేంద్రంలో మోడీ చేస్తున్న అవినీతి పాలనను ఎండగడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. అదే విధంగా తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ మరియు టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికు రోహిత్ రావు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## 1వ డివిజన్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 12( వాయిస్ టుడే): కరీంనగర్ నగరపాలక 1వ డివిజన్ తీగలగుట్టపల్లిలోని బస్తీ దవాఖానా ఆయుష్మాన్ భారత్ - హెల్త్ ,వెల్ నెస్ సెంటర్ లో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా వైద్య అధికారి లలితా దేవి,1వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం మన బస్తి దవాఖానాలో ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో మహిళలకు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కి సంబంధించిన ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మధుమేహం , రక్తపోటు, థైరాయిడ్, కిడ్నీకి సంబంధించిన పరీక్షలు మహిళలకు ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ముఖ్యంగా 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు మహిళలు ఇట్టి ఆరోగ్య సేవలు వినియోగించు కోవాలని 1వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ వైద్య అధికారిసుజాత , డిపిఓరవీందర్, వైద్యులు ప్రియాంక, లావణ్య,శ్వేత, ప్రణీత,వైద్య సిబ్బంది , ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్త జనం

వేములవాడ, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం బద్ది పోచమ్మ దర్శించుకోవడం ఆనవాయితీ శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి మహిళా భక్తులు కుటుంబ సమేతంగా భక్తులు తరలివచ్చి డప్పు సప్పులతో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల నైవేద్యాలతో పాటు పసుపు కుంకుమలను సమర్పించుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. శ్రావణమాసం మంగళవారం రోజున అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి, ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



## సోయా పంట క్షేత్రాలను సందర్శించిన ఏఈఓ

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.12(వాయిస్ టుడే) మండల కేంద్రమైన ముధోల్లోని సోయా పంట క్షేత్రాలను మంగళవారం వాగ్మరే ప్రవీణ్ సందర్శించారు. సోయా పంటలో కాండపు ఈగ సోకడం వలన పంట నిలువునా ఎండిపోవడం తద్వారా పూత కాత నిల్వకుండా రాలిపోవడం గమనించడం జరిగింది, దీని ఉధృతి వేగంగా విస్తరిస్తుందని తెలిపారు. బియ్యపుగింజ లాంటి తెల్లటి పురుగులు కాండానికి రంధ్రం చేసుకొని వెళ్లి కాండంలోని గుజ్జునంతటిని తినేస్తుందని తెలిపారు. వాతావరణ మార్పుతో కాండపు ఈగ ఉధృతి పెరుగుతుందన్నారు ఉధృతి నివారణకు రైతులకు సూచించిన మందులను పిచికారి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## విజయభేరి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఆదివారం హైదరాబాద్ లోని తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు తరలి వెళ్లాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయభేరి సభకు సోనియా గాంధీ తో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి హాజరవుతారని, అట్టి సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన డిక్లరేషన్లు ప్రకటిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తాటిపాముల లింబాద్రి, సిద్ధ గౌడ్, సాజిద్, కర్నాల శ్రీనివాస్, నీల ఆంజనేయులు, మల్లికార్జున్, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## అమృత వాటిక కోసం మట్టి సేకరణ

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.12(వాయిస్ టుడే) మండల కేంద్రమైన ముధోల్లోని వివిధ కాలనీలో మంగళవారం దేశ రాజధానిలో నిర్మించ తలచిన అమృతవాటిక కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు నా మట్టి నా దేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అమరులను స్మరించుకోవడం కోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అమృత వాటిక కోసం మట్టి సేకరించి దేశ సేవ కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు యోగేష్, నాగేష్, రాజు, లక్ష్మణ్, రవి, భూషణ్, మోహన్, శ్రీనివాస్, శశి కుమార్ పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన మండల పంచాయతీ అధికారి

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మంగళవారం మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు సమ్మెలో ఉన్నందున చిన్నారులకు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివోఏ లను ఇన్చార్జీలుగా నియమించి అంగన్వాడి కేంద్రాలను తెరిపించారు.. ఈ సందర్భంగా ఎంపీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి విద్యార్థులకు, గర్భిణీలకు బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివోఏలు విధులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సదాశివ్, వివోఏలు పాల్గొన్నారు



## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామాలలో తీర్మానాలు

కామారెడ్డి/ బిక్కనూర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తిప్పాపూర్, మోటాట్ పల్లి గ్రామల రెడ్డి సంఘ సభ్యులు మంగళవారం తీర్మానం చేసి రాష్ట్ర రెడ్డి ఐక్యవేదిక కోర్ కమిటీ చైర్మన్ నాగర్తి చంద్ర రెడ్డికి తీర్మానం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిరుపేద రెడ్డిలకు అండగా ఉంటామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని, ఈ నెలలోపు రెడ్డి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 13 సెప్టెంబరు, 2023



## శ్రామిక జీవులకు కమ్యూనిస్టు పార్టీయే భరోసా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### పాత కొత్తగూడెంలో 47 కుటుంబాలు సిపిఐలో చేరిక

కొత్తగూడెం/సెప్టెంబర్ 12(వాయిస్ టుడే) : కష్టాన్ని నమ్ముకొని జీవించే శ్రామిక జీవులకు, పేద వర్గాలకు కమ్యూనిస్టు పార్టీయే భరోసా కల్పిస్తుందని, ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం శ్రమిస్తున్న కమ్యూనిస్టు పార్టీకి ప్రజలు అండగా నిలవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెం ఏరియాలో 47 పేద కుటుంబాలు మంగళవారం సిపిఐ పార్టీలో చేరాయి. వీరికి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పార్టీ కండువాలు కప్పి, ప్రాధమిక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు, సెంటిమెంట్ ను ఆసరా చేసుకొని రాష్ట్రంలో ఎన్నో పార్టీలు పురుడుపోసుకొని అనతి కాలంలోనే కనుమరుగయ్యాయని, అధికారం ఉంటేనే కనిపించే పార్టీలతో ప్రజలకు ఎలాంటి శాశ్వత ప్రయోజనాలు చేకూరవన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి పుట్టిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన పోరాడుతూ అజేయంగా నిలిచిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు నిత్యం అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాల్పంచుకునే సిపిఐకి జనాదరణ పేరుగుతోందన్నారు. ఇతర రాజకీయ పార్టీలు ధన బలేమేకాని ప్రజాబలం లేదన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా ఉద్యమిస్తున్న సిపిఐకి ప్రజాబలం ఉన్నంతకాలం ఏశక్తులు అడ్డుకోలేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, పట్టణ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, కిలారు ప్రసాద్, మాచర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణచారి, శరత్ తదితరులు పాల్గొనగా, పార్టీలో చేరిన వారిలో కోడి మల్లేష్, సంజయ్ భార్గవ్, రామకృష్ణ, సాంబ, సంపత్, సంతోష్, రుక్మిణి, శ్రవంతి, శ్రీదేవి, లీలావతి, రామలక్ష్మి, మందాకిని తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ విధానం రద్దు చేయాలి

### రాష్ట్ర అద్యక్షులు దుర్గం శ్రీనివాస్

ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లాఆసుపత్రి లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ హాజరై ఉద్యోగుల సమస్యల గురించి తెలుసుకుని వారి సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానన్నారు ఔట్ సోర్సింగ్ ఏజన్సీ విధానం రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా లేదా సంక్షేమ బోర్డ్ ద్వారా వేతనాలు చెల్లించాలని పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం 19,000 చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కోశాధికారి బొంకంటి సుభాష్ ఐసీయూ రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్ స్వామి మరియు హాస్పిటల్ ఉద్యోగులు పాల్గొని సిరిసిల్ల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేందర్ అధ్యక్షుడు బి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి, శ్యామ్ కోశాధికారి శంకరయ్య సంయుక్త కార్యదర్శి,బి.శ్రీకాంత్ కార్యనిర్వహణాధికారి ఏ రఘుపతిపద్మ, దీప సుజాత,అనిల్చంద్రశేఖర్ తదితరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు సెక్యూరిటీ పేషెంట్, కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఉపసర్పంచ్ పుట్టపాక బిక్షం మృతి బాధాకరం

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ /చిలుకూరు: సెప్టెంబర్12( వాయిస్ టుడే ప్రతినిధి) చెన్నారిగూడెం మాజీ ఉపసర్పంచ్ పుట్టపాక బిక్షం మృతి బాధాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం చిలుకూరు మండలం చిన్నారి గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బిక్షం కరెంటు షాక్ తో మృతిచెందగా ఆయన పార్దేవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు. అనంతరం మాట్లాడుతూ.... వారి మృతి కుటుంబానికి తీరని లోటు అని, వారు గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య, బిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, కొవ్వూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గంట శ్రీనివాస్, పంతులు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ కు 30,001వేల ఆర్ధిక సాయం

### అందజేసిన సర్పంచ్ గుండు మనీష్ గౌడ్



భువనగిరి సెప్టెంబర్ 12 ( వాయిస్ టుడే) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సేవాకార్యక్రమాలు మెచ్చి శ్రీ క్రిష్ణ యూత్ అసోసియేషన్‌కు సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ తనవంతు సహాయంగా శ్రీ క్రిష్ణష్టామి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల బహుమతులకు కృష్ణాష్టమి వేడుకలకు రు. 30,001/- ఆర్థిక సహాయం అందజేయడమే కాకుండా, బహుమతులు ప్రదానోత్సవ వేడుకలు నిర్వహణ విడియో చిత్రీకరణ ఖర్చులు చెల్లించడానికి అంగీకరించిన సర్పంచ్ మనీష్ గౌడ్ కి శ్రీ క్రిష్ణ యూత్ అసోసియేషన్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా హుస్నాబాద్ సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐఓసి) ప్రారంభం

**18 కోట్ల 50 లక్షలతో హుస్నాబాద్ (ఐఓసి) నిర్మాణం**

**17 ప్రభుత్వ కార్యాలయాలు ఐఓసీలో ఉంటాయి**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్.**



హుస్నాబాద్ సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే) ఈరోజు రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు అలాగే హుస్నాబాద్ మండలం గాంధీనగర్ లో 18 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐఓసి) ప్రారంభిస్తామని అనంతరం పోతారం(ఎస్) శుభంగార్డెన్ దగ్గర జరిగే హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమాయత్త సభకు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు. మంత్రి హరీష్ రావు ఉదయం హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు అలాగే గ్రామంలో శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు అనంతరం హుస్నాబాద్ పట్టణంలో ఏసీపీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు అనంతరం హుస్నాబాద్ పరిపాలన సమీకృత భవన సముదాయం (IOC)ను ప్రారంభిస్తారు అక్కడే మీడియా సమావేశాన్ని నిర్వహిస్తారు. మధ్యాహ్నం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) శుభం గార్డెన్ దగ్గర జరిగే బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమాయత్త భారీ బహిరంగ సభ లో హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి హాజరయ్యే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడతారు.






## ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించింది. దానిలో భాగంగా ఎన్నికల సంఘం ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. ఆడ మగ /స్త్రీ పురుష బేధంతో పాటు ట్రాన్స్ జెండర్ పర్సన్స్ అనే విభాగాన్ని కూడా తీసుకురావడం జరిగింది. కాబట్టి ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్క ట్రాన్స జెండర్ పర్సన్స్ ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ పర్సన్స్ వారికి తగిన అవకాశాలు కల్పించినట్లయితే అన్ని రంగాలలో ముందుకు వెళ్తారని కాబట్టి ప్రతి ఒక్కరు అభివృద్ధి పథంలో వెళ్లడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి జీవనోపాధి గురించి ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే ఓటు విలువను గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం వారి పేరును ఫామ్ సిక్స్ లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే సమావేశానికి విచ్చేసిన 40 మంది ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ కు ఓటు నమోదు పారాలను అందించి వారి చేత దరఖాస్తు చేయించడం జరిగింది . అలాగే వారిలో ఒకవేళ ఎవరైనా ఇతర నియోజకవర్గాలలో ఉంటే అక్కడికి వారి యొక్క దరఖాస్తు ఫారాలను పంపిస్తామని తెలియజేయడం జరిగింది. సమావేశంలో ట్రాన్స్ జెండర్ పర్సన్స్ నాయకులు జమునమ్మ కౌసల్య సూరమ్మ మదుష మొదలగు వారు పాల్గొన్నారు.

## మొర్రాయిపల్లి శివారులోని వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం

ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామ శివారు లోని వ్యవసాయ బావిలో మంగళవారం గుర్తు తెలియని మగ శవం పడి ఉన్నది. తెల్లటి షర్ట్,పాయింట్ ధరించి ఉన్నాయి. సుమారు 50 నుంచి 60 సంవత్సరాలు ఉంటాయి. ఇక్కడికి ఎందుకు వచ్చాడు ఎలా చనిపోయాడు అన్ని కోణాలలో ఎస్ఐ శేఖర్ రెడ్డి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఎవరైనా గుర్తించినట్లయితే పోలీస్ స్టేషన్ ముస్తాబాద్ కు తెలుపగలరు. 8712656371, 9666155150.

## అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

## అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### CITU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు. భాస్కర్



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో : నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె లో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు లేబర్ ఆక్టర్ ప్రకారము నెలరోజుల ముందే ఐసిడిఎస్ కమిషనర్ సమ్మెకు పోవడం జరిగింది కేసీఆర్ ప్రభుత్వము అంగన్వాడీలను బెదిరించడం సరైనది కాదని సిఐటియు ఖండిస్తుంది, ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే సమ్మెను ఉధృత చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తుంటే అంగన్వాడి టీచర్ల తో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నియంతృత్వ పాలనలో వివరించడం సరైనది కాదని. అంగన్వాడి సెంటర్లను తాళాలు పగలగొట్టి ఐకెపి వివోఏలకు పంచాయతీ సెక్రెటరీలకు అప్పజెప్పడంసరైన పద్ధతి కాదని. ఎవరి పని వారే చేయాల్సిన అవసరం ఉంది రాజ్యాంగం నిబంధనలు ఉల్లంఘించి బి ఆర్ ఎస్ ప్రభుత్వము వ్యవహరిస్తుంది. జయలక్ష్మి అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలిమాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం రూ 26000/-లు ఇవ్వాలి, పెన్షన్ ఈ ఎస్ ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ 10 లక్షలు, హెల్పర్లకు రూ 5 లక్షలు చెల్లించాలి. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయిచాలి. 60 సంవత్సరాల దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వల్లంటరి రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలి. ప్రమాద బీమా సౌకర్యం 5లక్షలు చెల్లించాలి. సమ్మె నోటీసులో తెలియజేసిన ఇతర డిమాడ్స్ అన్నింటిని పరిష్కరించాలి.



## అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్‌కు ఆత్మీయ వీడ్కోలు

రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) కొత్తగా ఏర్పడిన రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బి సత్య ప్రసాద్ అత్యుత్తమ సేవలు అందించారని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కొనియాడారు. మంగళవారం సాయంత్రం సిరిసిల్ల పంచాయితీ రాజ్ గెస్ట్ హౌస్ లో ఖమ్మంకు అదనపు కలెక్టర్ గా బదిలీ పై వెళ్లిన బి సత్య ప్రసాద్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి జిల్లా అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మొదటి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బి సత్య ప్రసాద్ 3 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలు అందించారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో జిల్లా ఉన్నత స్థానంలో నిలవడంలో బి సత్య ప్రసాద్ పాత్ర ఎంతో ఉందన్నారు. కొత్తగా ఏర్పడిన రాజన్న సిరిసిల్ల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావంతంగా అమలయ్యేలా మానిటరింగ్ చేశారన్నారు. అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ శిక్షణ కలెక్టర్ గా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి అదనపు కలెక్టర్ గా ఇక్కడనే పనిచేసే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావించానని అన్నారు. సిరిసిల్ల తనకు రెండో హోమ్ టౌన్ అయిందన్నారు. ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో మంత్రి శ్రీ కే తారక రామారావు,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అధికారుల సహకారం మరువలేనిదన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీవోలు ఆనంద్ కుమార్, మధుసూదన్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గౌతంరెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, డి ఆర్ డి ఓ నక్క శ్రీనివాస్, డోర్స్ ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి పి బి శ్రీనివాస చారి,జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి.**

**సరైన పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు,02 ఆటో లు స్వాధీనం**

**డీఎస్పీ నాగేంద్రచారి**



వేములవాడ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) వేములవాడ డిఎస్పి నాగేంద్రచారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెట్టేకుంటా గ్రామంలో ఈరోజు ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మట్లాడుతు ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ గారి ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలల చే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 34 ద్విచక్ర వాహనాలు ,02 ఆటోలు సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులకు సరైన పాత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చు అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, డైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం తరుచుగా నిర్వహిస్తామని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లు కరుణాకర్, కృష్ణకుమార్, ఎస్ఐ, ఆర్ఎస్ఐ లు డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## -మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ 12(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను ఈనెల 15 వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలతో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ప్రపంచానికి అన్నం పెట్టే రైతులనే కాదు వైద్యాన్ని నందించే డాక్టర్లను కూడా ఆందించగలదని నిరూపించేలా రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 15 ప్రారంభించనున్నందున జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలకు చెందిన దాదాపు 25వేల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులతో, ఎన్సీసీ, ఆర్మీ ట్రైనింగ్ సెంటర్ల విద్యార్థులతో రేకుర్తి నుంచి మెడికల్ కళాశాల వరకు భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నోడల్ అధికారిని నియమించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, కలెక్టర్ గోపి, సీపీ సుబ్బారాయుడు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టౌన్ ఏసీపీ నరేందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, డీఆర్డీఓ శ్రీలత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేణి మధు, వివిధ కళాశాల యాజమాన్యాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



### రాయపోల్ మండల కేంద్రంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం

దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి సెప్టెంబర్ 12: సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో సమ్మేళనం నిర్వహించారు రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గం లో ముదిరాజుల సత్త చూపిస్తామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత జనాభా పెరిగి ఉన్న ముదిరాజులకు సరైన గౌరవం దక్కలేదు లేదని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరూ ముదిరాజులు మా హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

### బాధిత కుటుబానికి ఆర్థిక సాయం అందిచిన మట్ట రాణి



ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రము లోని మొన్నటి రోజున ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన కౌలు రైతు అనమేని నర్సింలు కి బిఆర్ స్ నాయకురాలు మట్ట రాణి 5000 ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు అనంతరం శ్రీరామ ఇండస్ట్రీస్ నామాపూర్ నివాసులు 5000 ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు వారికి కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వినయ్ రావు, ముదిరాజ్ నాయకులు గజ్జెల రాజు మాట్లాడుతూ మృతుడి నిరుపేద కుటుంబానికి తోచిన సహాయం అందించాలని కోరారు.

### బిఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి, గులాబీ గూటికి చేరిన ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాకేష్



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్12(వాయిస్ టుడే) తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గులాబీ గూటిలో చేరుతున్నారని, ఆరేపల్లి రాకేష్ బిజెపి పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, సోమవారం క్యాంప్ కార్యాలయంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాకేష్ గులాబీ గూటిలో చేరగా, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తున్న వారంతా బీఆర్ఎస్‌లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు, మండల అధ్యక్షులు ప్రేమ్ చందర్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్పారపు దయాకర్, ఆరేపల్లి ఎల్లారావు, ఆరేపల్లి మధు,కల్వల రాజు, కల్వల సాగర్, తదితరులు పాల్గొన్నారు..



### మక్తల్‌లో ముదిరాజుల భారీర్యాలీ

**జనసంద్రంగా మినీ ట్యాంక్ బండ్**

**వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి.**

**ముదిరాజ్ ఐక్యవేదికలో ముదిరాజు రాష్ట్ర నాయకులు**

మక్తల్ సెప్టెంబరు 12 (వాయిస్ టుడే) రాష్ట్రంలో 70 లక్షల ముదిరాజ్ జనాభా ఉన్న అన్ని రంగాల్లో అభివృద్ధి చేందలేదని యాబై నియోజక వర్గాల్లో చట్టసభక పంపంచే ఓటు బ్యాంకు ఉన్నా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులు స్థానం దక్కలేదని దీనికంతటికి నిరక్షరాస్యతనే కారణమని రాష్ట్రం ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. మరి ముఖ్యంగా మక్తల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కొరకు గత కొన్ని సంవత్సరాలుగా వాకిటి శ్రీహరి ప్రయత్నిస్తున్నారని చాలా కష్టపడుతున్నారని అలాంటి వారికి కచ్చితంగా టికెట్ కేటాయించాలని లేకుంటే మక్తల్ లో కాంగ్రెస్ పార్టీని కూడా టిఆర్ఎస్ తో సమానంగా బొంద పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.

మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఐక్యవేదికలో జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర విరాట్ సంఘ నాయకులు పెద్ద విజయ్ కుమార్. అందే బాబయ్య. లాలాపేట లల్లు. హాజరయ్యారు.అంతకు ముందు మినీ ట్యాంక్ బండి మక్తల్ ప్రధాన రహదారి గుండా చందాపూర్ గ్రామం వరకు దాదాపు 3వేల బైకులతో దాదాపు వందా కార్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సంఖ్యా బలంగా రాష్ట్రం లో అధిష్టానంతో కొట్లాడి ఎమ్మెల్యే సీట్లు పొందాల్సిన ప్రధాన నాయకులుగా యువ నాయకులు.ఉన్న అధికారి తెరాస పార్టీ నుండి ఒక్కరు కూడా టికెట్ సంపాదించలేదని. అందుకు అన్ని కులాల వారీగా ముదిరాజులం ఐక్యమత్యంతో పార్టీల రహితంగా రాష్ఠంలో ముదిరాజులు పోటీలో ఉంటే ఆయననే గెలిపించే రకంగా కంకణ బద్దులౌవుదామని పలువురు అన్నారు. అందుకు ఎంత కష్టమైనా తమ పిల్లల్ని చదివించి ఉన్నతవంతులుగా తీర్చిదిద్దామని అప్పుడే చట్టసభల్లో మనదైన ముద్ర ఉంటుందని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులౌవుదామని పలువురు అన్నారు. పెద్ద ఎత్తున ముదిరాజుల రహదారిపై ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించకపోవడంతో వాహనాదారులు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.





### ఎటిగడ్డ కిష్టాపూర్‌లో ఘనంగా హనుమాన్ల కాడి జాతర

దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 12, సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని ఏటిగడ్డ కిష్టాపూర్ హనుమాన్ల కాడ జాతర ఘనంగా నిర్వహించారు జాతర సందర్భంగా ఏటిగడ్డ కిష్టాపూర్ కోల్గూర్ వేములగట్ పల్లెపహాడ్ రాంపూర్ తొగుట వెంకటరావుపేట చందాపూర్ తదితర గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి ట్రాక్టర్ అందంగా అలంకరించి జాతర వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టలను చేయించారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు జాతరలో మండలి బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమురయ్య ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు సొసైటీ చైర్మన్ మల్లేశం సర్పంచ్ స్వామి బాలయ్య రజిత తదితరులు పలువురు పాల్గొన్నారు.



### పర్యావరణాన్ని పరిరక్షించాలి: మేయర్ సునీల్ రావు

కరీంనగర్ 12(వాయిస్ టుడే) మట్టితో తయారు చేసిన వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షించాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ఈనెల 18న జరిగే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్ లోని 46వ డివిజన్ కార్పొరేటర్ వంగల శ్రీదేవి పవన్ కుమార్ డివిజన్ ప్రజలకు తన సొంత నిధులతో తెప్పించుకున్న మట్టి వినాయకుల పంపిణీ జరిగింది. ముఖ్యఅతిథిగా మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై 46వ డివిజన్ పాతాబజార్ ప్రాంతానికి చెందిన మహిళలు, చిన్నారులకు ఇండ్లలో ప్రతిష్ఠించి పూజించేందుకు చిన్న చిన్న మట్టి గణపతులను మేయర్ తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మట్టి వినాయకుల ప్రతిష్టపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చాలా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం నగర వ్యాప్తంగా ప్రతి మండప నిర్వాహకులు మట్టి గణపతులను ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కోల మాలతి సంపత్, నక్క పద్మ కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



### 34,50 డివిజన్లలో మంత్రి పర్యటన

కరీంనగర్ (వాయిస్ టుడే)కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా మంగళవారం పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు నగరంలో పర్యటించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 34వ డివిజన్ ముకరాంపుర శాలీమార్ ఫంక్షన్ హాల్ వద్ద స్థానిక కార్పొరేటర్ షఖీరా అంజూమ్ బర్కత్ అలీతో కలిసి మంత్రి గంగుల, మేయర్ సునీల్ రావు నగరపాలక సంస్థకు చెందిన 76.65 లక్షల సాధారణంగా నిధులతో ఎస్ఓబ్లూజీ డ్రయినేజీ పైపులైన్, సీసీ రోడ్ల నిర్మాణంకు భూమిపూజ చేశారు. అనంతరం 50వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ బైపాస్ రోడ్డు హనుమాన్ నగర్ ప్రాంతంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద స్వాగత తోరణ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



### అభివృద్ధికి, ప్రగతికి నిదర్శనం వచ్చిన అవార్డులే

**మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ 12(వాయిస్ టుడే)జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రగతిపథంలో ముందంజలో నిలిచిందనడానికి వచ్చిన అవార్డులే నిదర్శనమని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డులను జిల్లా కలెక్టర్, నగర మేయర్, చొప్పదండి ఎమ్మెల్యే లతో కలిసి గ్రామ పంచాయతీలకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గ్రామాలలో పల్లెప్రగతి స్ఫూర్తితో పారిశుధ్యం మెరుగుపరుచుకొని ఒడీఎఫ్ ప్లస్ గ్రామంగా ప్రకటించుకొని గ్రామంలోని ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల వినియోగం, ప్రతి ఇంటి నుంచి తడిపొడి చెత్త సేకరణ, తడిచెత్తతో ఎరువుల తయారీ, ఆదాయాన్ని సమకూర్చుకోవడం, ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డెన్స్ లాంటి కార్యక్రమాలను చేపట్టుకోవడంలో మన గ్రామాలు ముందంజలో నిలుస్తున్నాయని అన్నారు. క్యాటగిరి 1 ద్వారా జిల్లాలోని 2వేల కంటే తక్కువ జనాభా గల గన్నెరువరం మండలం ఖాసీంపేట, చిగురుమామిడి మండలం లంబడిపల్లి, కరీంనగర్ మండలం ఫకీర్పేట, చొప్పదండి మండలం దేశాయిపేట, తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామాలకు, క్యాటగిరి 2 ద్వారా నుంచి 5వేల జనాభా కలిగిన శంకరపట్నం మండలం ఖాచాపూర్, గంగాధర మండలం గట్టుభూత్కూర్, కురిక్యాల, మానకొండూర్ మండలం ముంజంపల్లి, కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామాలు, క్యాటగిరి 3 ద్వారా 5వేల పై జనాభా గల రామడుగు మండలం వెలిచాల తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్, పర్లపల్లి, మానకొండూర్ మండలం గంగిపల్లి, గంగాధర మండలం గర్షకుర్తి గ్రామాలు అవార్డులను సాధించాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, నగర మేయర్ వై.సునీల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ వీరబుచ్చయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఖాళీ జాగాలకు ఇంటి నెంబర్లు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇవ్వబడును..?

## జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



కరీంనగర్ 12(వాయిస్ టుడే) మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ (వల్లంపాడు)లో ఎలాంటి ఇంటి నిర్మాణాలు లేకున్నా ఖాళీగా ఉన్న జాగాకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దాదాపు 80 నుంచి 100 వరకు ఇంటి నెంబర్లు ఇవ్వడాన్ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ..వల్లంపాడులోని సర్వే నెంబర్ 81లో రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఎలాంటి నాల కన్వర్షన్ లేకుండా, లే అవుట్స్ అనుమతులు సుడా, డీవీసీ అనుమతులు లేకుండానే ఖాళీ స్థలంలో ఇండ్లు ఉన్నట్లు ఇంటి నెంబర్లు తీసుకొని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేయడం ద్వారా కోట్ల రూపాయలను ప్రభుత్వాదానికి గండి కొట్టడం జరిగిందని ఆరోపించారు. ఒక ఇంటికి అనుమతి ఇవ్వాలన్న, ఇంటి నెంబర్లు కేటాయించాలంటే అనేక నిబంధనలు పాటించాల్సింది ఇవేవీ పాటించకుండానే మున్సిపల్ అధికారులు పెద్దఎత్తున డబ్బులు తీసుకొని ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండానే ఖాళీ స్థలంలో ఇండ్లు ఉన్నట్లు ఇంటి నెంబర్లు కేటాయించడం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన 8 గ్రామాలలో ఎక్కువ చోట్ల ఖాళీ జాగాలకు ఇండ్లు నిర్మాణాలు లేకున్నా ఇంటి నెంబర్లు కేటాయించడం జరుగుతుందని, ఇది పూర్తిగా ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ఆరోపించారు. నగరపాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇతర అధికారులు పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లోనే పని చేస్తున్నారని, ఆక్రమ పద్ధతిలో ఇంటి నెంబర్లు, నిర్మాణ అనుమతులు ఇస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మున్సిపల్ అధికారులు ఆస్తులపై ఐటీ దాడులు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నగరపాలక సంస్థలో ఇప్పటికే డీజిల్ కుంభకోణాలు, ఖాళీ స్థలంలో ఇండ్లు ఉన్నట్లు ఇంటి నెంబర్లు, పాత గ్రామ పంచాయతీ పేర్ల మీద ఇంటి నిర్మాణ అనుమతులు, ట్రాక్టర్ల ఇలా అనేక కుంభకోణాలు బయటకు వస్తున్నా మేయర్ ఎందుకు స్పందించడం లేదని? మేం ప్రశ్నిస్తున్నాం అన్నారు. నగరపాలక సంస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో జరుగుతున్న కుంభకోణాలపై కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎంక్వయిరీ చేయాలని, బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కుంభకోణాలపై ఇంటిలెన్స్ నగరపాలక సంస్థ కమిషనర్, జిల్లా కలెక్టర్, సీడీఎంఏ హైదరాబాద్ ఫిర్యాదు చేస్తామని స్పందించకుంటే నగరపాలక సంస్థ ఎదుట ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కుంభకోణంపై ఏసీబీ, సీఐడీ ద్వారా సమగ్ర విచారణ చేసి అక్రమ పద్ధతిలో ఇచ్చిన ఇంటి నెంబర్లను, రిజిస్ట్రేషన్లను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నగర కార్యదర్శి వసీం అహ్మద్, జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, ప్రశాంత్, నాయకులు అస్తపురం విక్రమ్, బద్రి నేత, అరుణ్, అంజలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బియ్యాన్ని దోచుకున్న మిల్లర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

## కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ రైస్ మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలి: సిపిఐ

**కరీంనగర్ 12(వాయిస్ టుడే)** ప్రభుత్వ బియ్యాన్ని మిల్లర్లు దోచుకతిన్నారని, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సొంత జిల్లాలోనే కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, దీనిపై వెంటనే ప్రభుత్వపరంగా విచారణ జరిపించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గోపికి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు మాట్లాడుతూ..పౌరసరాఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, సివిల్ సప్లై చైర్మెన్ రవీందర్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత జిల్లాలోనే సీఎంఆర్ బియ్యం లో రైస్ మిల్లర్లు పూర్తి అవినీతికి పాల్పడి ప్రభుత్వ సొమ్మును దాదాపు 800 కోట్లకు పైగా దోచుకున్నారని, దీనిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలో ఇంత పెద్దఎత్తున అవినీతి జరుగుతుంటే మంత్రి గంగుల కమలాకర్, సివిల్ సప్లై చైర్మెన్ రవీందర్ సింగ్ మౌనంగా ఉండడం ఏంటి అని? ప్రశ్నించారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి పౌరసరఫరాల అధికారులు మిల్లర్లపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వడ్లను బియ్యం సీఎంఆర్ గా మార్చడానికి ఈనెల 30 చివరి తేదీ ఉన్నప్పటికీ నేటికీ 40శాతం మాత్రమే పూర్తయ్యాయని అన్నారు. రెండేళ్లుగా



బియ్యాన్ని అమ్ముకుంటూ సీజన్లో గా మార్చి సీఎంఆర్ ను విడుతల వారీగా అప్పజెప్పుతూ రైస్ మిల్లర్లు అక్రమ దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్, జమ్మికుంట హుజురాబాద్, మానకొండూర్ లలోని కొందరి రైస్ మిల్లు ఓనర్లు అధికార యంత్రాంగాన్ని పేరు మోసిన లీడర్లను, ప్రజా ప్రతినిధులను మేనేజ్ చేస్తూ అక్రమ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మాఫియా జిల్లాలో అడ్డు అదుపు లేకుండా పోయిందని, ప్రభుత్వ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మారాయించి బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుంటూ రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేస్తూ రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి అంటగడుతున్నారని పేర్కొన్నారు. ఈ అక్రమ దందాతో కొందరు రైస్ మిల్లర్లు కోట్లకు పడి గెత్తారని, రైస్ మిల్లుల్లో అక్రమాలు జరుగుతుంటే పీడియాక్ట్ నమోదు చేయాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఒక లారీ ఏసీకే బియ్యానికి అనుమతి ఇస్తే అధికారులు 30 వేల రూపాయల వరకు లంచం తీసుకుంటున్నారని, ఇది చాలా దుర్మార్గమైన దోపిడి చర్య అని వాపోయారు. మిల్లర్లకు చేసిన కేటాయింపులకు సీఎంఆర్ లెక్కలకు ప్రతి సీజన్ లో తేడాలు ఉండడం ఈ అక్రమాలకు నిదర్శనమని వారు తెలిపారు. నిత్యం కరీంనగర్ నుంచి భూపాలపల్లి ములుగు పెద్దపల్లి మంచిర్యాల మీదుగా సిరోంచా మహారాష్ట్రలకు అక్రమ బియ్యం తరలుతున్నదని, అక్రమ బియ్యం రవాణా అరికట్టడంలో జిల్లా అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆగ్రహం చేసారు. జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమ రవాణాను బియ్యం అవినీతిపై బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, మంత్రి గంగుల చైర్మెన్ రవీందర్ సింగ్ చిత్తశుద్ధి ఉంటే విచారణకు అధికారాలు ఇవ్వాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో మిల్లర్ల అవినీతిపై, గంగుల కమలాకర్, రవీందర్ సింగ్ లపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కి వినతి పత్ర సమర్పణలో కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, మచ్చ రమేష్, రవీందర్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసియస్‌ను సందర్శించిన నాబార్డ్ జిఎం లు




**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్12(వాయిస్ టుడే):** మంగళవారం సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించిన ఏ వి భవాని శంకర్,ప్రభోదిత పాండే నాబార్డ్ జియంలు సంఘంను సందర్శించి ప్యాక్స్‌లో కంప్యూటరైజేషన్ వలన జరిగే లాభాలు ఇంటెలెక్ట్ సాఫ్ట వేర్‌లో ఏమైనా దిద్దుబాట్లు ఉన్నాయా అని సంఘ అధ్యక్షులను, కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి అడిగి తెలుసుకోవడం జరిగినది. అనంతరం సంఘ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి అడిగి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ పాలక వర్గ సభ్యులు, కే డి సి సి బి, సి ఈ ఓ సత్యనారాయణ రావు , నాబార్డు డి డి ఎం పి. మనోహర్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ శశి దర్ రావు, ఎస్టాబ్లిష్ మెంట్ మేనేజర్ హాన్మంత రావు , ప్యాక్స్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ,సూపర్ వైజర్ కే. సాగర్ రెడ్డి, కార్యదర్శి బి. సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్‌లో “ఠాణా దివస్ కార్యక్రమం విజయవంతం




**గంభీరావుపేట సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున ఠాణా దివస్” కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని గంభీరావుపేట మండలంలోని గ్రామాల కు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందని,ప్రజా సమస్యల పరిష్కారమే ఇతివృత్తంగా క్షేత్ర స్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని, ప్రజల నుండి స్వయంగా దరఖాస్తులు స్వీకరించడానికే ఠాణ దివాస్ కార్యక్రమం ద్వారా సాధ్యమైనంత సమస్యలను త్వరగా పరిష్కరించడం కోసం ఠాణా దివస్ కార్యక్రమం చేపట్టినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్.పి తెలిపారు గంభీరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకోగానే ఎస్పీ అఖిల్ మహాజన్ కు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, గంభీరావుపేట ఎస్సై బొజ్జ మహేష్ పుష్పగుచ్చము ఇచ్చి సాధార స్వాగతం పలికారు. మండల ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించి, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించి గంభీరావుపేట ఎస్సై బొజ్జా మహేష్ ద్వారా తెలుసుకుని సమస్యలను అడిగి చట్టపరంగా పరిష్కరం అయ్యే వాటిని పరిష్కరించ డం జరిగింది. పరిష్కారం కానీ ఉన్న కొన్ని సమస్యలను ఆయా శాఖల అధికారులకు ఫార్వర్డ్ చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో పాటుగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్ పోలీసు సిబ్బంది మండల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండేలా బ్యాంకర్స్ చర్యలు తీసుకోవాలి: జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి




**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):** ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండేలా బ్యాంకర్స్ చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సూచించారు. కలెక్టరేటు సమావేశ మందిరంలో మంగళవారం రోజున జిల్లా స్థాయి బ్యాంకర్స్ ప్రత్యేక సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ మారు మూల ప్రాంత్రాల నుండి పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగివుండేలా చర్యలు తీసుకోవాలని,జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ ఓపెన్ చేసి డిజిటల్ బ్యాంకింగ్ సేవలందించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాల ఏర్పాటుతో ఇప్పటి వరకు బ్యాంక్ సేవలు పొందని అర్హులైన వారికి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేయాలని తెలిపారు. జిల్లాలోని ఓటర్ల జాబితాలననుసరించి బ్యాంక్ ఖాతాలు లేనివారిని గుర్తించాలని పెర్కోన్నారు. ఈ నెలాఖరులోగా రైతు ఋణ మాఫీ నగదు లబ్ధిదారులకు అందేలా చూడాలని, పంట ఋణాలు ఈ నెలాఖరులోగా రెన్యువల్ చేయాలని సూచించారు. వ్యవసాయశాఖకు సంబంధించి తిరస్కరించబడిన 383 మంది రైతులకు సంబంధించిన ఋణమాఫీ నగదు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖకు, బ్యాంకర్లకు తెలిపారు. ఎస్.సి. కార్పోరేషన్ సంబంధించి గ్రౌండింగ్ చేయబడని 14 యూనిట్లను ఈ నెలాఖరులోగా గౌండింగ్ చేయాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి పి.ఎం.ఇ.డి.పి. కింద 53 మంది లబ్ధిదారులకు ఋణాలు మంజూరు అయ్యాయని, వాటిలో 42 మార్జిన్ మనీ అందాల్సి వుందని, ఆ పనులు వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధికి సంబంధించి స్వయం సహాయక సంఘాలలో 1.06 శాతం మాత్రమే నిరర్ధక అప్పుల కింద ఉన్నాయని, వీటిని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటుతో బ్యాంకర్లకు రెన్యువల్స్ చేసే విధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి ఎం ఎఫ్ఎంఈ కింద లబ్ధిదారులకు ఋణాలు అందచేయాలని బ్యాంకర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు శ్రీ రామకృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పరిశ్రమలు అధికారి శ్రీలక్ష్మి, ఎస్.సి. కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, మెప్మా పిడి రమేశ్, రిజర్వు బ్యాంక్ ప్రతినిధి విభన్ వ్యాస్, నాబార్డు డిడిఎం వినయకుమార్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండు టన్నుల బొగ్గు రికవర్...!

**పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) గోదావరిఖని:** సింగరేణిలో సిబ్బంది సమాచారం మేరకు.రెండు టన్నుల తొంబై కేజీలు బొగ్గు రికవరీ చేశారు. ఈరోజు నమ్మదగిన సమాచారం మేరకు జూనియర్ ఇన్స్పెక్టర్ ఉమేష్ సార్ ఆధ్వర్యంలో టీమ్ తో కలిసి సుందిళ్ల ఏరియా లో 2 టన్నుల 90 కిలోలు బొగ్గును రికవరీ చేయడం జరిగినది. ఇట్టి కోల్ విలువ 6,270 ఉంటుంది. ఈ కోల్ ను సీఎస్పీ లో అన్లోడ్ చేసి దానికి సంబంధించిన రిసిప్ట్ తీసుకోవడం జరిగినది.



# తెలంగాణలో మొదటి డిజిటల్ టీ దుకాణం కరీంనగర్లో ప్రారంభం

**మార్కెటులో విడుదల చేసిన జేమ్ ఓపెన్‌క్యూబ్ టెక్నాలజీస్.. కృత్రిమ మేదస్సుతో టీ మాస్టర్ లేని దుకాణం**
**కరీంనగర్ ప్రారంభోత్సవంలో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్**

**కరీంనగర్, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి డిజిటల్ టీ దుకాణం కరీంనగర్లో ప్రారంభమైంది, జెమ్ ఓపెన్‌క్యూబ్ టెక్నాలజీస్ ప్రై.లిమిటెడ్ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్)తో రూపొందించిన ఈ (వాటర్, టీ, కాఫీ) మెషిన్ సాంప్రదాయ టీ మాస్టర్ అవసరం అవసరం లేకుండా రోజుకి 24 గంటలు పనిచేస్తు టీ ప్రియులకు కొత్త శకానికి నాంది పలుకుతుంది. కరీంనగర్ మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ రెడ్డవేని వంశి ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ ఎదురుగా “డిజిటల్ చాయ్ వాల” పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ బి. వినోద్ కుమార్, కరీంనగర్ మేయర్ వై.సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి-రవిశంకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ మరియు ఇతర నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంప్రదాయ టీ షాపుల మాదిరిగా కాకుండా, జెమ్ ఓపెన్‌క్యూబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన ఈ మెషిన్, టీ, కాఫీ, లెమన్ టీ, బాదం టీ, పాలు, బిస్కెట్లు మరియు చల్లబడిన వాటర్ బాటిళ్లను ఆటోమేటిక్ పద్ధతిలో కేవలం క్యూఆర్ కోడ్ పై స్కాన్ చేయడం ద్వారా కష్టమర్లకు అందిస్తుంది. ఈ సందర్భంగా జెమ్ ఓపెన్‌క్యూబ్ టెక్నాలజీస్ సంస్థ సిఈఓ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే 600కి




పైగా మెషీన్లు అమ్ముడయ్యాయని, ఈ త్రైమాసికంలో 10,000 మెషీన్‌లను ఇన్‌స్టాల్ చేయాలనే లక్ష్యంతో, జెమ్ ఓపెన్‌క్యూబ్ ముందుకు వెళ్తుందని, కరీంనగర్ లో మా మొదటి మెషీన్ విడుదల పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, దేశవ్యాప్తంగా బుకింగ్ లు వస్తున్నాయని, 1 లక్ష 67 వేలకు లభ్యమయ్యే ఈ మెషీన్ ను టీ లవర్స్ ఉండే ప్రతిచోటకు అందుబాటులోకి తీసుకువెళ్లడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. కరీంనగర్‌కు చెందిన మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ వంశీ మాట్లాడుతూ, ఈ వినూత్న మెషీన్ మాస్టర్ డిస్ట్రిబ్యూషన్ ని దక్కించుకోవడం ఆనందంగా ఉందని, జిల్లా అంతటా మెషీన్‌లను ప్రారంభించాలని అనుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెమ్ ఓపెన్‌క్యూబ్ ఎండి ఈ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు సవరణ నూతన ఓటర్ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కలెక్టర్లకు ఆదేశాలు

**వాయిస్ టుడే ప్రతినిధి (భువనగిరి ప్రతినిధి):-** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాల ద్వారా అందిన దరఖాస్తులపై సమీక్షిస్తూ నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరిం చాలని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలు, లింగ నిష్పత్తి వారీగా దరఖాస్తు ఫారాలను పరిశీలించి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వివరిస్తూ నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించడంతో పాటు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచుగా సమావేశాలు నిర్వహించి ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో సవరణలపై ప్రజలను చైతన్యపరిచేలా చర్యలు తీసుకుంటు



న్నామని, దివ్యాంగులు, వయోవృద్ధులను ఓటరు జాబితాలో ప్రత్యేక మార్కింగ్ చేయడం జరుగుతుందని, జనాభా, లింగ నిష్పత్తి ప్రకారంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కళాశాలలలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో చేర్చే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్సులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ. భాస్కర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, తహసిల్దారులు, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుపడుతుంది.. మహిళలు మహిళా ఆరోగ్య కేంద్రాలు వినియోగించుకోవాలి

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి

**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-** యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య మహిళ క్లినిక్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుపడుతుందని, అందుకుగాను మహిళలు మహిళా క్లినిక్లను ఉపయోగించుకుని ఆరోగ్యవంతులుగా ఎదగాలని మహిళలకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రాయితీలు కల్పిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మహిళల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళలు గర్భవంతు లైనప్పుడు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికఆహార పదార్థాలను అందజేస్తుందని, అదేవిధంగా నెల నెల ఆరోగ్య కేంద్రాల ద్వారా గర్భిణీ



మహిళలకు పలు ఆరోగ్య సూక్తులను వివరిస్తున్నారని, డెలివరీ కాగానే కెసిఆర్ కిట్టు తదితర వసతులు కల్పిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రతి ఒక మహిళ మహిళా ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి డాక్టర్లను కలిసి తమ ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్12(వాయిస్ టుడే):** సుల్తానాబాద్ రజక సంఘం హిందూ స్మశాన వాటిక మరమ్మత్తులు చేయించి బోర్వెల్ వేయించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుల్తానాబాద్ లోని సాయిరాం గార్డెన్ పక్కన గల రజక సంఘం హిందూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి పిచ్చి మొక్కలను తొలగించి వైకుంతధామ అన్ని సౌకర్యలతో నిర్మించాలని కోరారు, ఇక్కడ నీటి సౌకర్యం బోర్వెల్ నిర్మాణం చేపట్టాలని అన్నారు, మహిళలకు పురుషులకు వేరు వేరుగా స్నానాలు ఏర్పాటుచేసి ప్రజల కు ఇబ్బంది తొలగించాలని రజక సంఘం నాయకులు కోరారు, ఈ కార్యక్రమంలో నిట్టూరి శ్రీనివాస్ నిట్టూరి ఆనంద్ పోచాని.శ్రీనివాస్ దేశెట్టి మహేందర్ తోటపల్లి సంతోష్. నిట్టూరి శ్రీనివాస్ చాతల శివ పాల్గొన్నారు.

## అన్నపై అభిమానంతో తలనీలాలు సమర్పించిన

### జనసేన నాయకులు ఆగండ్ల శంకర్



**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్12(వాయిస్ టుడే):** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పూసాల కు చెందిన ఆగండ్ల శంకర్ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కొండగట్టు అంజనేయ స్వామికి తలనీలాలు సమర్పించిన పెద్దపల్లి జనసేన అభ్యర్థి ఆగండ్ల శంకర్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ప్రజా సమస్యలపై చర్చించేందుకు భారతీయ జనతా పార్టీ మద్దతు పలికాడు అని అన్నారు, సంక్షోభం నిరసనలు నిరాహార దీక్షలు చేపట్టడం ద్వారా కొన్ని సమస్యలను రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు, కరువు పీడిత ప్రాంతాల నుండి వలసలు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న రైతులకు సంతాపంగా పవన్ కళ్యాణ్ నిరసన పాదయాత్రకు నాయకత్వం వహించిన వ్యక్తి అని అన్నారు, రెండు వేల ఇరవై నాలుగు లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తలనీలాలు ఇచ్చానని ఆగండ్ల శంకర్ యాదవ్ తెలిపాడు..

## క్రీడా పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్12(వాయిస్ టుడే): ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత ప్రారంభించారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ మేరీస్ స్కూల్ ప్రాంగణంలో పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ పద్నాలుగు పదిహేడు సంవత్సరాల విభాగంలో బాలికల ఎస్‌జిఎఫ్ మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్, కోకో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మన సుల్తానాబాద్ లో క్రీడాకారులు ఉన్నారని తెలిపారు,క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం, ఆరోగ్యం, దృఢంగా ఏర్పడుతాయని వివరించారు.



## వైకుంఠధామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కి వినతిపత్రం

**అశ్వాపురం, సెప్టెంబర్ 12:(వాయిస్ టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం ఎస్సీ కాలనీలోని వైకుంఠధామం కు రోడ్డు సౌకర్యం కల్పించాలని మంగళవారం ఎస్సీ కాలనీ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వైకుంఠధామానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రెవెన్యూ శాఖ నక్ష లో రోడ్డు సౌకర్యం ఉందని, ఇప్పుడు అది ఆక్రమణ కు గురైందని రెవెన్యూ అధికారులకు ఎంతో కాలంగా విన్నవిస్తున్న పట్టించుకోవడంలేదని వారు అన్నారు. వైకుంఠధామం కు దారి సౌకర్యం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు గద్దల రామకృష్ణ, ఇసంపల్లి కృష్ణ, రామకృష్ణ, జుపెల్లి కిరణ్, డేవిడ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, రాజశేఖర్, రావులపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర క్రీడాకారుల ప్రతిభ



**మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే):** బెంగళూరులో సెప్టెంబర్ 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగిన అండర్ 19 నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు క్రీడాకారులు 3 గోల్డ్ మెడల్స్ సాధించారని జట్టు మేనేజర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్ తెలిపారు, బాలుర సింగిల్స్ లో రిషింద్ర బాలికల సింగిల్స్ లో రక్షిత శ్రీ, మిక్స్ డబుల్ లో సాత్విక్ రెడ్డి, వైష్ణవి గోల్డ్ మెడల్స్ సాధించారు, ఈ జట్టుకు కోచ్ అనిల్ కుమార్ వ్యవహరించారు, వీరిని బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ సంఘం బాధ్యులు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్, చీఫ్ అడ్వైజర్ మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులందరూ మెడల్స్ సాధించిన క్రీడాకారులను, టీం మేనేజర్, కోచ్ ను అభినందించారు.

## షేర్ మార్కెట్ పేరుతో 2.11 కోట్లు మోసం చేసిన వ్యక్తి అరెస్ట్...!



**పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) గోదావరి ఖని:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో. హైదరాబాద్ నుండి మంచిర్యాల కు వస్తున్నాడానే తెలవడంతో చెవ్వా. రవి నీ అరెస్టు చేశారు. క్రెడిట్ కార్డ్స్ అని బ్యాంక్ పాస్ బుక్స్, చెక్ బుక్స్ 8,100 నగదు రిజిస్టర్ బుక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు చెవ్వా రవి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలలో అమాయక ప్రజలను షేర్ మార్కెట్ లో డబ్బులు పెట్టుబడి పెడితే తక్కువ సమయం లో ఎక్కువ డబ్బులు సంపాదించ వచ్చు మీరు నాకు డబ్బులు ఇస్తే మీకు ఎక్కువ లాభాలు రోజువారీగా, వారం రోజుల వారీగా, నెల వారీగా అధిక మొత్తం లో లాభంతో డబ్బులు ఇస్తాను అని మాయమాటలు చెప్పి వారిని నమ్మించి 50 మంది వద్ద నుండి సుమారు 2.11 కోట్ల డబ్బులు వసూల్ చేయడం జరిగింది. ఇట్టి డబ్బులలో కొంత షేర్ మార్కెట్ లో పెట్టగా నష్టం రావడం జరిగింది. కొంత డబ్బు తన స్వంతగా వాడు కోవడం జరిగింది అని తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సుధాకర్, అశోక్, టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రసాద్, లచ్చన్న సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్తు షాక్‌తో యువకుడు మృతి

**మునగాల సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే):** మునగాల మండలంలోని రేపాల గ్రామానికి చెందిన రావులపెంట మహేష్ (24) వృత్తి రీత్యా ఎలక్ట్రిషన్. మహేష్ సూర్యాపేట లోని36వ వార్డులో తన మిత్రునితోపాటు ఉంటూ ప్రైవేట్ గా ఎలక్ట్రీషన్ వర్క్ చేస్తున్నాడు. మంగళవారం తన గదిలో ఎలక్ట్రిక్ కుక్కర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై దుర్మరణం పాలయ్యాడు. మృతుడు అవివాహితుడు అని గ్రామస్తులు తెలిపారు.

# అంగన్వాడి సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే రఘునందన్ రావు



**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 12:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు సమ్మెకు సంఘీభావం తెలిపారు అంగన్వాడి టీచర్ల న్యాయమైన కోరికల్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము వారి కోరిక కూడా న్యాయమైన కోరికలు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన అటువంటి మాట ప్రకారమే అంగన్వాడీ టీచర్లు అడుగుతున్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ రాష్ట్రంలో ఒక్కరు కూడా కాంట్రాక్టు వర్కర్స్ ఉండాలని చెప్పిన ముఖ్యమంత్రి గారు అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వం ఉద్యోగులుగా నియమించాలని భారతీయ జనతా పార్టీ శాసనసభ్యునిగా నేను ఈ సందర్భంగా వారిని డిమాండ్ చేస్తున్నాను రెండు ప్రస్తుతం వారికి చెల్లించినటువంటి వేతనం 13600 రూపాయల వేతనాన్ని 25 వేలకు 26 వేలకు పెంచాలని అది సముచిత మైనటువంటి నిర్ణయం అవుతుందని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఒరిజినల్‌గా కింద అంగన్వాడీ టీచర్లు నియామకాన్ని జరిగినప్పుడు వాళ్లను ఏ ఉద్దేశం తోటైతే గర్భిణీ స్త్రీలను మహిళలను చిన్నపిల్లల్ని సంరక్షించడం కోసమని ఒప్పుకొని ఈరోజు ఊర్లో సర్వే కావాలంటే వీళ్లే రావాలంటూ లేదంటే బిఎల్ఓ గా పని చేయాలంటూ అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వానికి ఏ అవసరం వచ్చిన అంగన్వాడీ టీచర్లను ఉపయోగించుకుంటున్నారు అడిగే రీతి లోపల సమాన పనికి సమాన వేతనం అడుగుతున్న లేరు వాళ్లు ఇతర డిపార్ట్మెంట్ గొప్పవాళ్ళకి 50 వేల లక్ష ఇవ్వమని అడుగుతలేరు నిజాయితీగా పని చేస్తున్న మీరు చెప్పిన ప్రతి పనికి తూచా తప్పకుండా గ్రామాలు బాగున్నాయి మాకు అవార్డులు వచ్చినాయి అని చెప్పుకుంటున్నాం కదా మీరు గుర్తించాలి మీరు న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలి అప్పటిదాకా వారు చేసేటువంటి సమ్మెకి పోరాటానికి భారతీయ జనతా పార్టీ శాసన సభ్యునిగా నూటికి నూరు శాతం మద్దతు ఉంటానని తెలియజేస్తున్నాను.

## మహిళ ఆరోగ్యం.. ఇంటింటికి సౌభాగ్యం

### భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి,(వాయిస్ టుడే ప్రతినిధి):** ఆరోగ్య మహిళ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమము వలిగొండ మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో భువనగిరి శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రారంభించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణా రెడ్డి,జిల్లా వైద్యాధికారి డా. కె.మల్లికార్జున్ రావు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేషించి భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం ఇంటింటికి సౌభాగ్యమని ప్రతి మంగళవారం మండల పరిదిలోని అందరు మహిళలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు వచ్చే వ్యాదులను ముందస్తుగా గుర్తించడం ద్వారా ప్రాణపాయం నుంచి రక్షించు కోవచ్చానని,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా ఎ కె.మల్లికార్జున్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఆరు పీహెచ్సీలు పీహెచ్సీ గుండాల, బీబీనగర్, పోచంపల్లి,నారాయణపురం వలిగొండ, యాదగిరి గుట్టలలో ఆరోగ్య మహిళ క్లినిక్ లు అందుబాటులోనికి వచ్చాయని, 30 సంరాలు దాటిన ప్రతి మహిళా ఈ కేంద్రాలలో ఆరోగ్య పరీక్ష చేసుకోవాలని సూచిస్తూ తెలియని ఎన్నో ఆరోగ్య సమస్యలతో భాదపడుతారని మందస్తుగా గుర్తించి ప్రతి మహిళ ప్రభుత్వం అందిస్తున్న సేవలు పొందాలని ముఖ్యంగా ఓరల్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ కౌన్సేస్ లను ముందుగా గుర్తించి వైద్యము పొందితే నయమైపోతుందని ప్రతి మహిళ పరీక్షలు చేయించుకోవాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , జడ్పిటిసి వాకటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి, సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీ పల్సం రమేష్ ఎంపీటీసీ బాగ్యమ్మ, ఎంపీటీసీ యశోద, మండల పరిధిలోని గ్రామ సర్పంచులు వైద్యాధికారులు డా. సుమన్ కళ్యాణ్ పి ఓ ఎన్ సి డి డా,, జ్యోతి,డా,,జుబేదా,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

**మునగాల సెప్టెంబర్ 12(వాయిస్ టుడే):** ప్రోహిబిడేట్ తొలగించి రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రుణమాఫీ పొంగిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మునగాల తహసిల్దార్ ఆంజనేయులకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ రుణమాఫీ అయిన రైతులు కొత్త రుణాలు తీసుకొనుటకు ప్రోహిబిడేట్ అని చూపిస్తున్న కారణంగా రైతులు కొత్త రుణాలు తీసుకోనే అవకాశం లేకుండా పోతున్నారని వెంటనే ప్రోహిబిడేట్ తొలగించి రుణాలు ఇవ్వాలని, దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని. యూనియా రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాల్సిందిగా. రుణమాఫీ ఇంకా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు చంద్రయ్య, మండల కార్యదర్శి స్టాలిన్ రెడ్డి, ఎస్కె సైదా, మల్లారెడ్డి, ఏ కృష్ణారెడ్డి, బి కృష్ణారెడ్డి, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు గడ్డం వినోద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది – జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు మన బడి అనే కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాటశాలలో అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. మాతా శిశు కేంద్రంలో ప్రసవాలు సంఖ్య పెరిగిందని, కాని సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు సానిటేషన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించినారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జిల్లాలోని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో పని చేసి జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ముందజలో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నరేష్ జిల్లా పరిషత్ సభ్యులు మరియు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు కోసం సెంటర్లు..

### జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్...




**పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే) గోదావరిఖని:** సెప్టెంబర్ 19 లోగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి... స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్. సింగరేణి వన్ ఇంక్లైన్. కార్మికులతో మాట్లాడుతూ.. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ పోలింగ్ లో తప్పనిసరిగా పాల్గోనాలి. అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి సెప్టెంబర్ 12, 13 రెండు రోజులు రామగుండంలోని ముఖ్యమైన కూడళ్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటురామగుండం పట్టణంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో నూతన ఓటరు దరఖాస్తులు ఫారం 6, 7, 8 స్వీకరించేందుకు రైల్వే స్టేషన్, ఎన్ టి పి సి మేడిపల్లి సెంటర్, ఎన్ టి పి సి టిటి గెట్, బస్టాండ్, జిఎం ఆఫీస్, గౌతమ్ నగర్ చౌరస్తా, ఆర్ ఎఫ్ సి ఎల్ సెక్యూరిటీ మెయిన్ గేటు, మార్కెట్ , మార్కండేయ కాలనీలో ఆంజనేయ స్వామి టెంపుల్ , గోదావరి ఖని చౌరస్తా వంటి పది ముఖ్యమైన కూడళ్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు మంగళవారం, బుధ వారం రెండు రోజుల పాటు ఏర్పాటు చేసినట్లు, ఓటరు జాబితాలో పేరు పరిశీలించుకోవాలని, లేనిచో దరఖాస్తు చేసుకోవాలని voters.eci.gov.in వెబ్ సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితాలో పేరు సరి చూసుకొని, లేని పక్షంలో ఫామ్ 6 ద్వారా తప్పనిసరిగా నూతన ఓటరుగా సెప్టెంబర్ 19 లోపు నమోదు చేసుకోవాలని, అలాగే సవరణలను ఫారమ్ 8 ద్వారా చేసుకొని తెలిపారు తెలిపారు

## సాయికి కన్నీటి వీడ్కోలు

### నివాళ్లర్పించిన సీపీఐ నేత కూనంనేని, ఎమ్మెల్యే వీరయ్య



**భద్రాచలం, సెప్టెంబర్ 12 (వాయిస్ టుడే):** సిపిఐ నాయకుడు, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి బిల్లా సాయికుమార్ కు మంగళవారం కన్నీటి వీడ్కోలు పలికారు. ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందిన విషయం విధితమే. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సాయి భౌతికకాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి చిన్నతనం లోనే మృతి చెందడం బాధాకరమని అన్నారు. సిపిఐలో చురుకైనా నాయకునిగా ఉంటూ అందరి మన్ననలు పొందాడని, సమస్యలపై తనదైన రీతిలో స్పందించి పరిష్కారానికి మార్గాలు చూపేవాడని కూనంనేని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని, సాయి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఏఐఎస్ఎఫ్ లో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా ఎదిగి యువజన సమస్యల పరిష్కారానికి బలమైన పోరాటాలు చేశాడని చెప్పారు. ఏఐటియూసీ జిల్లా కార్యదర్శిగా కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. పలువురి నివాళి – బల్లా సాయికుమార్ మరణ వార్త తెలుసుకున్న పలువురు ఆయన భౌతక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే పొదెం వీరయ్య మృతదేహం పై పుష్పగుచ్చాలను ఉంచి నివాళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను భద్రాచలం వచ్చిన కొత్తలో సిపిఐ యువకుల్లో సాయితో సన్నిత సంబంధం ఉండేదని, గత ఎన్నికల్లో తనతో కలిసి ప్రయాణం చేసినట్లు చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు డా.తెల్లం వెంకట్రావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల్ల తిరుపతి రావు, నక్కా ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీను, బొగాల శ్రీనివాస రెడ్డి, చింతిర్యాల రవికుమార్, సీపీఎం నాయకులు మచ్చా వేంకటేశ్వర్లు, ఎం బాల నర్సారెడ్డి తదితరులు సాయి మృతదేహం వద్ద నివాళ్లర్పించారు.

# ధర్మపురికి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప మంత్రి చేసిన అభివృద్ధి అంటు ఏమి లేదు

### డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల జిల్లా(వాయిస్ టుడే )12,23:** 17 న సోనియా గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో మంగళవారం రోజున గొల్లపెల్లిలోని వైశ్య భవన్ లో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజీ జెడ్పీ చైర్మన్) ఆద్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మీడియా సమావేశ ముఖ్యాంగా 17 వ తేదీన హైదరాబాద్ లోని తుక్కు గూడలో సోనియా గాంధీ విజయబేరి సభలో ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాం. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతతత్వ పార్టీగా విభజించు పాలించు అన్న విధంగా పరిపాన కొనసాగిచడం జరుగుతుంది,ఇటు రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలను ఇస్తు రాష్ట్రంలో అధికారంలో కొనసాగడం జరుగుతుంది.మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి హోదాలో ఉండి ధర్మపురి నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి విషయంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి.కాళేశ్వరం లింక్ 2 కింద వెల్గటూర్



మండలంలో మరియు పెగడపల్లి మండలంలో వందలాది ఎకరాల భూమిని రైతుల నుండి బలవంతంగా తీసుకొని వారికి పరిహారం ఇప్పించే విషయంలో చొప్పదండి నియోజకవర్గంలో ఎకరాకు 20 లక్షలు ఇచ్చిన విధంగా ధర్మపురి నియోజకవర్గ రైతాంగానికి మంత్రి ఎందుకు ఇప్పించడం లేదు. తలాపున గోదావరి ఉన్న ధర్మపురి నియోజవర్గ ప్రజానికానికి త్రాగు నీరు అందించే విషయంలో శాశ్వత పరిష్కారాన్ని మంత్రి ఎందుకు చూపించడం లేదు.... సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్ తరహాలో ధర్మపురి నియోజకవర్గ ఎందుకు అభివృద్ధి చెందడం లేదో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలి.ధర్మపురి నియోజకవర్గానికి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప మంత్రి హోదాలో కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి అంటు ఏమి లేదు.ధర్మపురి నియోజకవర్గానికి ఒక పాలిటెక్నిక్ కళాశాల గాని, ఒక ఐటిఐ కళాశాల గాని, ఒక డిగ్రీ కళాశాల గాని, తీసుకురాగల అవకాశం ఉన్నప్పటికీ మంత్రి హోదాలో కొప్పుల ఈశ్వర్ కనీసం ప్రయత్నం కూడా చేయడం లేదు.2009 నుండి 2014 గా ఎమ్మెల్యేగా ఉండి, తర్వాత విప్ గా,మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చెయ్యడం లేదో సమాధానం చెప్పాలి.. బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ దారిలో పంపిన డబ్బులు పంచకుండా,విందులు వినోదాలు ఇవ్వకుండా ప్రజల వద్దకు నేరుగా వెళ్లి ఓట్లు అడిగే దమ్ము మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ఉందా.. ధర్మపురి నియోజవర్గంలో ఏమర్వో కార్యాలయానికి గాని, ఎంపిడివో కార్యాలయానికి గాని పోలీస్ స్టేషన్ కి గాని వెళ్తే ముందు మీరు ఏ పార్టీ అని అడుగుతున్నారు. ఈ విధంగా ధర్మపురిలో పరిపాలన కొనసాగుతుంది .ధర్మపురి నియోజవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు సోనియా గాంధీ విజయ బెరి సభకు హాజరై సభను విజయవంతం చెయ్యగలరు .ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నర్స గౌడ్, బతికపల్లి సర్పంచ్ శోభరాణి, సర్పంచ్ సత్యనారాయణ,సర్పంచ్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్,వెల్గటూర్ మండల మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, బొంకుర్ ఉప సర్పంచ్ శ్రీధర్,సీనియర్ నాయకులు అడ్వకేట్ సురేందర్,గొల్లపెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, వివిద మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.